వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 1,ఆగష్టు , 2023 16 పేజీలు

## పూర్తి స్వచ్ఛతా గ్రామాలే స్వచ్ఛ సర్వేక్షన్ ప్రథమ లక్ష్యం



16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

# మరణం మర్చిపోనివ్వట్లేదు

## ఎంతచేసినా ఏదో వెలితి..



ప్రభాతవార్త ప్రతినిధి/ములుగు : మరణమృదంగం... అధికారుల మనసును కలిచివేస్తోంది. వరదసహాయకచర్యల్లో బాగంగా రాజీలేని సేవలు అందించినా, ప్రాణాలుసైతం లెక్కచేయకుండా ప్రజలను కాపాడే లక్ష్యంతో పనిచేసినా వరదల్లో కొన్నిప్రాణాలు కోల్పోవడంపై జిల్లా అధికారుల మనసులను గాయపర్చిందనే చెప్పాలి. మీ ప్రాణాలకు మేము బరోసా అంటూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మనోధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నాలు చేస్తూనే అందుకు అనుగుణంగా సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతూ వచ్చారు.





- రాత్రనక.. పగలనకా...ప్రాణాలు ఫణంగాపెట్టినా..
- రక్షణ చర్యల్లో రాజీలేకున్నా.. వరదలతో సహవాసంచేస్తూ..
- కుటంబ బాగోగులుసైతం మరచి..
- సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టినా
- మనసును గాయపర్చిన మరణమృదంగం



# మేడారంపై అప్రమత్తం



- తాత్కాలిక భత్యం కింద బియ్యం, సరుకులు
- వ్యాధుల భారిన పడకుండా ఇంటింటా వైద్యం
- నాలుగు గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు
- పనులను పరిశీలించిన ఎంపీడీవో, తహాసిల్దార్, డీపీవో
- ఏ లోటు రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు
- వరద ముంపు గ్రామాల్లో పర్యటించిన మండల ప్రత్యేక అధికారి అప్పయ్య

మేడారం, ప్రభాతవార్త : వరదల భారిన పడి సర్వం కోల్పోగా మేడారంపై అంతా అప్రమత్తం అయ్యారు. జంపన్నవాగు ఉప్పొంగి మేడారంను ముంచెత్తింది. తూములవాగు పొంగి ప్రవహించి ఊరట్టం ఇండ్లపై ఇసుక మేటలు వేసి పనికి రాకుండా పోయాయి. కొత్తూరు, కన్నెపల్లి ఇదే తరహాలో సర్వం కోల్పోయారు. జిల్లా కలెక్టర్ ఈ గ్రామాల్లో పర్యటించి అన్ని శాఖల అధికారులు అప్రమత్తం అయ్యి ప్రభుత్వం అందిస్తున్న సహాయక చర్యలను చూడాలని ఆదేశాలు జారీ చేవారు.

## ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



మహబూబాబాద్, ప్రభాతవార్త

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు.

## వరదల వల్ల ఏర్పడిన నష్టాన్ని అంచనా వేయండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- వివిధ విభాగాలతో వరద నష్టంపై సమీక్ష సమావేశం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: గ్రేటర్ వరంగల్ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరద వల్ల ఏర్పడిన నష్టాన్ని అంచనా వేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.

## జీసీసీలో కారుణ్య నియామకాలు



ఏటూర్‌నాగారం,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ నందు వివిధ హోదాలలో పని చేస్తూ మృతి చెందిన ఉద్యోగ వారసులు ఐదుగురికి కారుణ్య నియామకాలు జరిపినట్లు జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ క్యాడర్లలో ఒకరు, సేల్స్ మెన్ క్యాడర్‌లో ఒకరు, మేజరర్ కమ్ వాచ్‌మెన్‌గా ఒకరు, వాచ్‌మెన్ క్యాడర్‌లో ఒకరి చొప్పున మొత్తం ఐదురురు ఎంపికైనట్లు తెలిపారు.

# మరణం మర్చిపోనివ్వట్లేదు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాణ నష్టంజరగకుండా చూడాలనే తాపత్రేయంతో వరదలతోనేసహవాసం చేస్తూ గడిపిన అధికారయంత్రాగానికి చివరిలో కొందరు మృత్యువు ఒడిలోకి చేరడం బాధనే మిగిల్చింది. గోదావరి వరదలు ములుగుజిల్లాలో ఓ రకంగా బీభత్సాన్నే సృష్టించాయి.ప్రజలు ప్రాణాలను అరచేతిలోపెట్టుకి దేవుడిపైనే బారంవేసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. వరదల ఉధృతితో గ్రామాలకు గ్రామాలు ముంపుకు గురికావడం, అనేక ప్రాంతాల్లో ప్రజలు వరదల్లో చిక్కుకొని ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో చెట్టుకొకరు పుట్టకొకరు తలదాల్చుకున్నారు. వరదలు ఊర్లని చుట్టుముట్టడంతో ఇళ్ళపైకప్పులపైన, డాబాలపైనా చేరి ప్రాణాలను కాపాడుకునే ప్రయత్నాలు చేసారు. రికార్డుస్థాయిలో కురిసిన వర్షాలతో వాగులు, వంకలు, ప్రాజెక్టులు పొంగిపొర్లి ఊర్లను ముంచెత్తాయి. కన్ను మూసి తెరిచేలోగా గ్రామాల్లోకి వరదనీరు వచ్చి చేరడంతో ప్రజానీకం బయటకు వెళ్ళేఅవకాశాలు కూడా లేకుండా పోయిన పరిస్థితి. ఓవైపు ప్రజలు దారేతెలియని దిక్కుతోచని పరిస్థితుల్లోఉంటే వందలాది మూగజీవాలుసైతం వరదల్లో చిక్కుకోవడం మనసును కలిచివేసిన పరిస్థితి.కళ్ళ ముందే ఒక్కోఅడుగు పెరుగుతూ వస్తుండటంతో తాము మరణానికి దగ్గరగా వెలుతున్నామనే భయోత్పాతాన్ని చవిచూసిన ప్రజలు సహాయంకోసం చూసిన ఎదురుచూపులు హృదయవిధారకమనే చెప్పాలి.

### విపత్కర పరిస్థితులు అధిగమించే దిశగా..

ఇలాంటి విపత్కర పరిస్థితులును అధిగమించేదిశగా ములుగుజిల్లా అధికారయంత్రాంగం తీసుకున్న అనేక చర్యలు జిల్లాలో భారీ ఉత్పాతాలు జరగకుండా అడ్డుకున్నాయనే చెప్పొచ్చు.జిల్లా కలెక్టర్,ఎస్పీలు వరద సహాయక చర్యల్లో సమన్వయ మంత్రాన్ని జపిస్తూ ఎక్కడికక్కడ క్రిందిస్థాయి అధికార యంత్రాగాన్ని అప్రమత్తంచేస్తూ తీసుకున్న నిర్ణయాలు చాలామేరకు సత్ఫలితాలను ఇచ్చాయనే చెప్పొచ్చు.ముఖ్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎన్‌డిఆర్‌ఫ్ బృందాలుచేసిన రిస్కీ ఆపరేషన్లు అనేక ప్రాంతాల్లో విజయవంతం కావడంతో పెద్దఎత్తున ప్రాణనష్టం జరగకుండా అడ్డుకున్నాయనేది సత్యం.జిల్లాలోని వెంకటాపురం మండలంలో జలపాతసందర్శనకు వెళ్ళి ప్రమాదస్థాయిలో పొంగిపొర్లుతున్న వాగుదాటలేక నట్టడవిలో చిక్కుకున్న 80మంది పర్యాటకులను రక్షించేదిశగా తీసుకున్న చర్యలు అనేకప్రాణాలను కాపాడగలిగాయి.ఈ ఆపరేషన్‌ను సాక్షాత్తూ జిల్లా ఎస్పీనే దగ్గరుండిమరీ స్వయంగా పర్యవేక్షణ చేయడం విశేషం. జలదిగ్బంధనంలోచిక్కుకున్నరిని రక్షించేక్రమంలో జిల్లా వ్యాప్తంగా కలెక్టర్,ఎస్పీల నేతృత్వంలో తీసుకున్న చర్యలు వరదభీబత్సం కారణంగా జల్లా బారీనష్టాలను చవిచూడకుండా చేసింది.వాగుల్లో,వరదల్లో చిక్కుకున్న అనేకమందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే క్రమంలో పోలీస్‌యంత్రాంగం,ఇతర అధికారులు ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా చేసిన కృషి అభినందనీయం.

### అంతచేసినా ఏదోవెలితి

వరద సహాయక చర్యల్లో ప్రాణాలను సైతం ఫణంగాపెట్టి వరదప్రభావిత ప్రాంతాల్లో రాజీలేని సేవలు అందించిన ప్రభుత్వం యంత్రాంగం మనసుగాయపడింది.వరదల సమయంలో కుటుంబాల కోసం కూడ అలోచనచేయకుండా భాదితులను రక్షించేదిశగా శతవిధాలుగా ప్రయత్నాలు చేసిన అధికారులు,ఉద్యోగులకు ఏటూర్‌నాగారం మండలంలోని చోటుచేసుకున్న మరణమృదంగం కలతను రేపిందనేచెప్పాలి.వరద బీభత్సంనుండి వందలాదిమందిని రక్షించినా కొండాయి లో చోటుచేసుకున్న ఘటన వారిని కలచివేసిందట. ఆ ఒక్క సంఘటన చోటుచేసుకోకపోతే చేసిన దానికి ఎంతో సంతృప్తిఉండేదనే అభిప్రాయాలు అధికారయంత్రాంగం నుండి వ్యక్తంకావడం చూస్తే ఏటూర్‌నాగారం ఘటన వారి మనసును ఏస్థాయిలో గాయపర్చిందో అర్ధంచేసుకోవచ్చు.

### కలెక్టర్,ఎస్పీలే స్వయంగా

ఈసారి వరదసహాయక చర్యల్లో సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ ఎస్పీలే స్వయంగా రంగంలోకి దిగడం విశేషం.జిల్లావ్యాప్తంగా సునామీని తలపించేరీతిలో బీభత్సాన్ని సృష్టించిన వరదలనుండి ప్రజలను కాపాడేదిశగా ఈ ఇరువురు ఉన్నతస్థాయి అధికారులు తీసుకున్న నిర్ణయాలు జిల్లాయంత్రాంగం నడుమనెలకొన్న సమన్వయాన్ని ప్రస్పుటం చేసిందనే చెప్పాలి.జిల్లాకు రెండుకళ్ళులా వరదసహాయక చర్యల్లో అనుక్షణం అప్రమత్తంగా పనిచేసిన చేయించిన ఈ ఇరువురు అధికారులతీరు ఓ ఆదర్శవంతమైన పనితీరుకు అద్దంపట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.ప్రధానంగా ఈ వరద ఆపరేషన్లకు సంబందించి తీసుకున్న కీలకమైన నిర్ణయాల్లో పోలీస్‌శాఖ పాత్ర నిజంగా అభినందనీయం.జిల్లా ఎస్పీ సహాయకచర్యల్లో భాగంగా ప్రజారక్షణ కోసం పడిన తాపత్రేయం నిజంగా చెప్పుకోదగ్గ అంశమే.జిల్లా బాస్‌అనేవిషయాన్ని సైతం పక్కనబెట్టి క్రిందిస్థాయి ఉద్యోగులతో మమేకమై రిస్కీ ఆపరేషన్లకు ఆయన చేసిన రూపకల్పన ములుగుజిల్లాలో బారీఉత్పాతాన్ని నిలువరించిందనేది వాస్తవిక అంశం.కొన్ని మరణాలు భాదాకరమే అయినప్పట్టికీ ఎన్నో ప్రాణాలను రిస్క్‌చేసి కాపాడిన ములుగుజిల్లా అధికారబృందం చేసిన సేవలు మరువలేనివనే చెప్పాలి.






# మేడారంపై అంతా అప్రమత్తం



(మొదటి పేజీ తరువాయి..)

ఈ క్రమంలో మేడారం ఏరియాలో తాత్కాలిక భత్యం కింద ఇంటికి 15 కిలోల బియ్యం, వారం రోజులకు సరిపడే సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ చిడెం బాబురావు, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద సరుకులు ఇచ్చారు. మేడారం రెడ్డిగూడెంలో మెగా వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశారు. డీఎంఅండ్ హెచ్‌వో అలెం అప్పయ్య ఆదేశాల మేరకు నలుగురు వైద్య బృందం సిబ్బందితో కలిసి ఇంటింటా వైద్యసేవలందించారు. ఇదిలా ఉండగా డీపీవో వెంకయ్య ఆదేశాల మేరకు 8 గ్రామాల్లోని గ్రామపంచాయతీ కూలీలు, కారోబార్లు, పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వాటర్ ట్రాక్టర్‌లతో ఇండ్లలో పేరుకుపోయిన ఒండ్రుమట్టిని తొలగించారు. దీంతో దుర్వాసన వెదజల్లకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్ ఈ పనులను పరిశీలించారు. వరద ముంపుకు గురైన మేడారం, కొత్తూరు, కన్నెపెల్లి, ఊరట్టం, నార్లాపురం, కాల్వపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి అప్పయ్య పర్యటించి పరిశీలించారు. వీరి వెంట ఆర్.ఐ సునీల్‌కుమార్, వీ.ఆర్.ఏలు, డాక్టర్‌ల బృందం చిరంజీవి, రణధీర్, మలేరియా సూపర్‌వైజర్ ఎం.డీ.ఖలీల్, హెల్త్ అసిస్టెంట్‌లు చేల తిరుపతి, మొగిలిపల్లి ముత్తయ్య, మేడా అనిల్‌కుమార్, డీటీ నాయక్, ఏఎన్‌ఎంలు రాజేశ్వరి, చంద్రకళ, గంగా, మంగ, శ్రీకళ, తదితరులు ఉన్నారు. తాడ్వాయి, గంగారం, దామరవాయి, నర్సాపురం, రంగాపురం, గ్రామాలకు చెందిన కారోబార్లు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు సీఎం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో పోస్టు కార్డుల ఉద్యమం




ప్రభాతవార్త– హన్మకొండ:

జర్నలిస్టులకు సీఎం కేసిఆర్ ఇచ్చిన హామీలు తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియూడబ్ల్యూజేఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టియూడబ్ల్యూజే (ఐజేయూ) హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్‌కు పోస్టు కార్డుల ద్వారా విన్నవించారు.

ఈ సందర్భంగా హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన భూమిక అత్యంత కీలకమైందని అనేక సార్లు సీఎం కేసిఆర్ జర్నలిస్టులను ప్రశంసించారని ఉద్యమ నేతగా ఆ తర్వాత ముఖ్యమంత్రిగా జర్నలిస్టలకు అనేక హామీలు ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు హామీలు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలు అర్హులైన జర్నలిస్టులకు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకస్మాత్తుగా అనారోగ్యాలకు గురవుతున్న జర్నలిస్టులు చికిత్స పొందే ఆర్థిక స్థోమత లేక అర్థాంతరంగా మృత్యువాత పడుతున్నారని, మరి కొందరు వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టు ఆరోగ్య పథకం జీహెచ్ఎస్ కింద అందించి హెల్త్ కార్డులు అమలయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న జర్నలిస్టులను గుర్తించి జర్నలిస్టు బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని తమ సంఘం ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళనలో భాగంగా వారం రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా సీఎం కేసిఆర్‌కు పదివేల పోస్టు కార్డుల పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గాడిపల్లి మదు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లా వెంకటరమణ, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, మాజీ అద్యక్షుడు పిన్నా శివకుమార్, నాయకులు పి.విష్ణువర్ధన్, ఎండి.నయిం, కే.దుర్గాప్రసాద్, గన్ను సంతోషన, అల్లె రామారావు, మాదిగల ఓదేలు, మహేష్, రామారావు, గజ్జి రమేష్, ఎండి. ఉస్మాన్‌పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి పుల్లా కరుణాకర్



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి సత్వరంగా పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి పుల్లా కరుణాకర్ అన్నారు.

సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో బాధితుల నుంచి 14ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్‌పి వివరాలే అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల్లో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా భేవివాదాలు, కుటుంబ, వ్యక్తిగత సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఎస్‌పి ఆదేశించారు.

# మోకుదెబ్బ నూతన మండల కమిటీ కమిటీ ఎన్నిక

**నల్లబెల్లి, జులై 31, ప్రభాతవార్త**



గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల నూతన కమిటీని మండల కేంద్రంలో డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ సూచన మేరకు మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పని రవీందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తండా సంపత్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏరుకొండ సదానందంగౌడ్, చిర్ర రమేష్‌గౌడ్, కోశాధికారి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కార్యదర్శి పెమాండ్ల రాములుగౌడ్, సహాయ కార్యదర్శులు గాజర్ల రాజమల్లుగౌడ్, పులి నర్సయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులు జక్కి ప్రభాకర్‌గౌడ్, గడ్డమీది బాబుగౌడ్, ఊట్కూరి శ్రీనివాస్‌గౌడ్, దొనికల రాజ్‌గౌడ్, కక్కెర్ల చేరాలుగౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా రెండవసారి మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ నా పై నమ్మకంతో మరోసారి భాధ్యత అప్పగించిన ందుకు గాను గౌడ్ సంఘం సమస్యలపై పరిష్కార దిశగా పనిచేస్తూ ఎల్లవేళలాగౌడ్ బాంధవులకు ఉంటూ వారి అభ్యున్నత కోసమై అహర్నిశలు కృషి చేస్తాని హామీ ఇచ్చారు.

## రహదారి బురదమయం

### - ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు



**చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త**

ప్రధాన రహదారి బురదమయంగా మారగా గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న దుస్థితి మండలంలోని బోజర్వు గ్రామంలో నెలకొంది. గ్రామంలో గతంలో ప్రధాన తారురోడ్డు ఉండగా ప్రజలకు ఎంతో సౌకర్య వంతంగా ఉండేదన్నారు. అలాంటి రోడ్డు ఇటీవలే పాడైపోయిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిందన్నారు. చెత్తాచెదారం, బురద అంతా రోడ్డుపై చేరి చిందర వందరగా మారిందన్నారు. ప్రధాన రహదారే ఇలా ఉంటే ఇక ప్రయాణించేది ఏలా అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తాత్కాళిక మరమ్మత్తు పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ కాని గ్రామ పంచాయతీ కాని పట్టించుకోవడం లేదంటున్నారు. దీంతో పగలే కాక రాత్రి పూట ప్రయాణం నరకాన్ని చూపిస్తుందంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బురద రోడ్డుతో ఇబ్బందులు లేకుండా నివారణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ఉప కులాలకు దళిత బంధు కల్పించాలి..

### -మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతి



**మల్హర్‌రావు, జులై 31, ప్రభాతవార్త**

ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంలో భాగంగా మొదటి ప్రాధాన్యతలో 40శాతం ఉప కులాలకు వర్తింపజేయాలని సోమవారం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఉపకులాల సంఘాల ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బానాల రాజరయ్ డెక్కలి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..దళితుల జీవితాల్లో వెలుగులు నింపుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం తాము స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఉపకులాల్లో అత్యంత వెనుకబడిన వారిలో సింధు, డక్కలి, మోచి, మాస్టిన్, వోలియా, దాసరి, దొంబర, బైండ్ల, మాలజంగం, మాదసికురవ, మితలయ్యవార్లు, సమగర, గోసంగి తదితర దళిత ఉప కులాలకు దళితబంధు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ఇంచార్జ్ గడ్డం మారుతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**



మహేశ్వరం గ్రామానికి చెందిన చిదురాల హేమంత్(19) అనే యువకుడు ఉరివేసుకొని సోమవారం మృతిచెందాడు. స్థానిక ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం హేమంత్ గత మూడు నెలల నుంచి ఊపిరితిత్తుల వ్యాదితో బాదపడుతుండేవాడు. ఇట్టివిషయాన్ని మనసులో పెట్టుకొని ప్రతి రోజు దిగాలు చెందుతుండేవాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో తాడుతో ఉరివేసుకొని ఆతన్మత్య చేసుకున్నట్లు తెలిపారు. శవపంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నర్సంపేట పరిధిలో ఇద్దరు సీఐల బదిలీలు

**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**

నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట టౌన్, దుగ్గొండి సీఐలు బదిలీ అయ్యారు.నర్సంపేట టౌన్ సిఐ పులి రమేష్ గౌడ్ వరంగల్ విఆర్‌కు బదిలీ కాగా దుగ్గొండి సీఐ సూర్య ప్రసాద్ వరంగల్ సిపిటిసికు బదిలీ అయ్యారు.వీరి స్థానంలో నర్సంపేట టౌన్ సిఐగా వరంగల్ సిసిఎస్ నుండి ఎస్.రవి కుమార్ కాగా వరంగల్ సిఎస్ బి నుండి పి.కిషన్ దుగ్గొండి సీఐగా రానున్నారు.

## త్రైత సిద్ధాంతా భగవద్గీత ప్రచారం



**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**


పట్టణంలోని కోర్టు వెనుకాల కాలనీలో సోమవారం త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్దాంత ఆదికర్త ఆచార్యా ప్రభోదానంద యోగీశ్వర్ రచించిన ఆధ్యాత్మిక గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరాలను తెలుసుకొనుట వలన మధ్యత్మా ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభోద సేవాసమితి హిందు జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షులు ఓం ప్రకాష్‌ఆచారి, కిరణ్‌చారి, రావణాచారి, విక్రమ్, శశిరేఖ, రోహిని, బ్రహ్మాచారి, వెంకటేశ్వర్లు, మంజుల రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

**ప్రభాతవార్త- హన్మకొండ:**

వరంగల్ వరద కారనంగా సర్వస్వం కోల్పోయిన కాకతీయ కాలనీ, వడ్డెర కాలనీ, సమ్మయ్యనగర్, ఇదిరానగర్ తదితర ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్‌రెడ్డి పర్యటించారు. ముంపు ప్రాంతాల ప్రజలకు బియ్యం, పప్పు, నిత్యవసర సరుకులను పంపిణి చేశారు. వరదల్లో సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు. అధికారంలోకి ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాగూ ప్రజలకు ఏమి చేయ్యదు. కాబట్టి బిజెపి తరుపున మేము చేస్తున్నాం కానీ ఒక్కరి వల్ల వరంగల్ వరద వళ్ల కలిగిన నష్టాన్ని పూరించడం సాధ్యం కాదు. వారితో పాటు కస్తూరి నవీన్, ప్రవీణ్, తిరుపతిరెడ్డి, సతీష్‌రెడ్డి, గౌరీ శంకర్, రూప్‌సింగ్, భాస్కర్, రాజేష్, కళ్యాణలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు



## బిజెపి నేత జన్మదినం

### -శివాజి యువసేన రక్తదానం

**పరకాల, జులై 31, ప్రభాతవార్త**



శివాజీ యువసేన పరకాల ప్రాంత అధ్యక్షుడు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి.జయంత్ లాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని శివాజి యువసేన ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. సోమవారం స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా 20మంది రక్తదానం చేయడం విశేషం. జన్మదినం సందర్భంగా 21వ కౌన్సిలర్ జయంత్‌లాల్ మాట్లాడుతూ శివాజీ యువసేన కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన యువకులను అభినందించారు. వారిచ్చిన రక్తంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి జీవం పోస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ యువసేన నాయకులు వి.రాజేష్, తిరుపతి, కే.సాయికృష్ణ, కే.శ్రావణ్, జె.రాజ్‌కుమార్, ఎండిపాషా, వున్న రఘు, పవన్, బ్లడ్ బ్యాంక్ డా.అరుణ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్‌లు సుమలత, ప్రశాంత్, స్టాఫ్ నర్సులు, రజిత, ప్రమీల, సిబ్బంది రమేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అలేటి రాజు నియామకం

**పరకాల, జులై 31, ప్రభాతవార్త**



పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షుడిగా ఆలేటి రాజు నియమితులయ్యారు. పార్టీ అభివృద్ధికి అందిస్తున్న సేవలను గుర్తించి పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి ఈ మేరకు సోమ వారం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వెంకట్రాంరెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు బొమ్మతి విక్రమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చందర్‌ను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**పరకాల, జులై 31, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు చందర్ కుటుంబాన్ని పరకాల బ్లాక్ కాంగ్రెషన మాజీ అధ్యక్షుడు మహ్మద్ పరామర్శించారు. ఇటీవల చందర్ తండ్రి అంకూస్ అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా పరకాల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రజాక్ పరామర్శించి ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని పార్టీ పరంగా సహకారం అందస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి కోడెపాక సమ్మయ్య, మాజీ కౌన్సిలర్ బొచ్చు దిలీప్, కోడెపాక దుర్గయ్య, బొచ్చు బిక్షపతి, బొచ్చు రవి, ప్రెస్‌క్లబ్ కన్వీనర్ దాసరి రమేష్, కోడెపాక భాస్కర్, విజయ్, ఒంటేరు రమేష్, చంద్ర విజేందర్, మోహన్‌బాబు, స్వామి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో మృతిచెందిన ప్రేమ్‌సాగర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలి

### - వి.హన్మంతరావు, నాయిని రాజేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త- హన్మకొండ:**



కరెంటు షాకుతో మృతిచెందిన ప్రేమ్ సాగర్ కుటుంబారికి ఆర్థిక సహాయం అందించాలని వి.హన్మంతరావు, నాయి ని రాజేందర్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు. సోమవారం మృతుని కుటుంబాన్ని వారు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయాన్ని అందిం చాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు పలు కాలనీలను సందర్శించి వరద బాదితులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఆల్‌ఇండియా ఎస్సీ డిపార్టుమెంట్ కోఆర్డినేటర్ పులి అనిల్‌కుమార్, జిల్లా మహిళా కాంగ్రెష్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ పాల్గొన్నారు.

# ప్రణాళికలు లేకనే పెను విపత్తు..

**-నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి -ఎకరాకు రూ.50వేల పరిహారం అందించాలి -చెక్‌డ్యాం నిర్మాణం శాస్త్రీయబద్ధంగా లేదు -ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**కాటారం/మల్హర్‌రావు, జూలై 31, ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రణాళికలు, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకనే విపత్తులో భాగంగా చెరువులు, కుంటలకు గండ్లుపడి మోరంచపల్లి గ్రామం వరదలకు కొట్టుకు పోయి ప్రజలు సర్వం కోల్పోయి రోడ్డునపడ్డారని మాజీమంత్రి, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాటారం మండలంలోని దామరకుంట, గుండ్రాత్‌పల్లి, మల్హర్‌రావుమండలంలోని వల్లెంకుంట, కుంభంపల్లి గ్రామాల్లో వరదల్లో కొట్టుకపోయిన మానేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న పొలాల్లో ఇసుక మేటలను బాధిత రైతులతో కలిసి పరిశీలించి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పొలాల్లో ఇంత పెద్ద ఎత్తున మేటలు వేయడానికి ఇసుక మాఫియే కారణం అన్నారు. ప్రభుత్వం ఇసుక మాఫియాను ప్రోత్సహించడం సిగ్గుచేటన్నారు. ఇసుక వ్యాపారులు మానేరు ఒడ్డున పెద్ద ఎత్తున కుప్పలు తెప్పలుగా నిల్వలు చేయడంతో భారీ వరదలకు పొలాల్లో ఐదు నుండి పది ఫీట్ల మేర మేటలు వేసినట్లు తెలిపారు. ఒక్కో ఎకరానికి ఇసుక దిబ్బలు తొలగించాలంటే రూ.యాభై వేల నుంచి డైబ్బై వేల వరకు ఖర్చు అవుతుందని, ఇందుకు ప్రభుత్వం ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరదల్లో కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, విద్యుత్ స్థంభాలను వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడమే కాకుండా సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ, మానవ తప్పిదంతోనే మోరంచపల్లిలాంటి విషాధకరమైన సంఘటనలు జరిగినట్లు తెలిపారు. మోరంచపల్లి విషాధానికి ముఖ్య కారణంపైన ఉన్న 69కుంటలు, చెరువులు తెగి మోరం వాగులోకి వరద రావడంతోనే పెను విపత్తు చోటు చేసుకుంది మనోవేదనకు గురయ్యారు. ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణాల విషయంలో గుత్తేదారుల జేబులు నింపేందుకు, కమీషన్‌లకు కక్కుర్తి పడిందే తప్ప శాస్త్రీయబద్ధంగా నిర్మించక పోవడం. చెక్‌డ్యాం సమీపంలో కరకట్టలు నిర్మించక పోవడంతో వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల తప్పిదంతోనే తెలంగాణలో రైతాంగం తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిఎం కేసిఆర్ కండ్లు తెరిచి చెక్‌డ్యాంల నిర్మాణాలు శాస్త్రీయబద్ధంగా జరిగాయ లేదా అని తేల్చడానికి నిపుణులతో ఒక కమిటీని వేసి నిర్ధారించి బాధ్యులైన అధికారులపై, గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో గంగారం, విలాసాగర్, దామరకుంట, వల్లెంకుంట, మల్లారం, తాడిచర్ల, ఖమ్మంపల్లి, చిన్న ఓదాల తదితర గ్రామాలకు ఇప్పటికైన ముప్పు ఉందని కరకట్టలు నిర్మించాలని, గత నాలుగూదేండ్లుగా చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాటారం వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, రాజిరెడ్డి, గుడాల శ్రీనివాస్, కారెంగల తిరుపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపిటీసీ నాగరాణి, కొండ రాజమ్మ, దామెరకుంట మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, రమేష్, మమత, తదితరులు పాల్గొన్నారు.




## వాటా బంధిని నిలుపుదల చేయాలని ఆర్డీఓకు వినతి




**మహముత్తారం, జూలై 31, ప్రభాతవార్త**

తరతరాల నుండి వాటా బంది సుంకరి నౌకరిని పుట్టల పోచయ్య అనే వ్యక్తి విఆర్‌ఏగా ఒక్కడే చేసుకోవడాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవికి సోమవారం వినతిపత్రం అందజేశారు. వారసత్వంగా సంక్రమించిన నీరటి నౌకరిని తాతలు ఇద్దరు 150సంవత్సరాల నుండి సంవత్సరానికి ఒకరూ చొప్పున ఒకరి తరువాత ఒకరూ చేసుకుంటూ అప్పటి కాలంలో ఎన్నో కష్టసుఖాలను భరించి 150సంవత్సరాలుగా కాపాడుకుంటూ అప్పటి ఇద్దరి తాతల నుంచి వచ్చిన వారసత్వం ప్రస్తుతం ఏడు కుటుంబాలుగా ఏర్పడ్డాయన్నారు. ఈక్రమంలో గత 8ఏండ్ల క్రితం పుట్టల పోచయ్య అతడు ఒక్కడే నీరటి నౌకరిని చేసుకుంటున్నాడన్నారు. ఎన్నోసార్లు గ్రామ పెద్దల సమక్షంలో పిలిపించినా పట్టించుకోకుండా అతడు ఒక్కడే చేసుకుంటున్నాడన్నారు. ఈక్రమంలో నీరటి నౌకరిని తెలంగాణ ప్రభుత్వం విఆర్‌ఏగా మార్పు చేసి ఒకరి పేరుమీదనే క్రమబద్దీకరించడం జరిగిందన్నారు. ఇట్టి క్రమబద్దీకరణ అతని పేరుపైనే ఉందన్నారు. అలాగే ఆనీరటితో పాటు సర్వే నంబర్ 249లో గల 0-25గుంటలు, సర్వే నంబర్ 250లో గల 0-26గుంటలు, సర్వే నంబర్ 342లోగల 0-36గుంటలు, సర్వే నంబర్ 343లో గల 1-28గుంటలు, 215లో గల 0-17గుంటల భూములు ఇనాం భూములని, మావాటాదారులు అందరి హక్కు అయినా భూములను అతని పేరు మీదనే పట్టా చేసుకొని రైతుబంధు తీసుకుంటున్నాడన్నారు. నీరటి నౌకరిని విఆర్‌ఏగా మార్చి అతడు ఒక్కనికే క్రమబద్దీకరణ జరిగిందని, అలాగే భూములను కూడా తీసుకున్నాడని వాటాబంధి సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున మా ఏడు కుటుంబాలను మోసం చేసి మాకు తీవ్ర అన్యాయం చేశాడని, కావున మాకు తగిన న్యాయం చేయాలని ఆర్డీఓను వేడుకున్నారు.

# మండలంలో క్షుద్రపూజల కలకలం..!

**-మూఢనమ్మకాలను వీడని ప్రజలు...**

**మహముత్తారం, జూలై 31, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలంలోని కోనంపేట వాటర్‌గ్రిడ్ మూడు దారుల కూడలి వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నల్లబొగ్గులు, నిమ్మకాయలు, కోడిగుడ్లు, దీపం తదితర వస్తువులు పెట్టిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణీకులు, ప్రజలు భయం భయంగా తమ ప్రయాణాలను సాగిస్తున్నారు. ఇప్పటికే ఇదే ప్రాంతంలో పలుమార్లు ఇలాంటి వ్యవహారాలు చేశారని పలువురు చెప్పకనే చెబుతున్నారు. గతంఓల ఇలాంటి విషయాల పట్ల పోలీస్ అధికారులు కళాజాత బృందాలచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేవారు. ఏది ఏమైనా కానీ ఇలాంటి మూఢ నమ్మకాలపై ప్రజల విశ్వాసాన్ని వీడనాడేలా ప్రభుత్వ యంత్రాంగం నాటికల ద్వారా అవగాహన కల్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పెరుక సంఘం మండల అధ్యక్షునిగా తిప్పని రాజశేఖర్



**మహముత్తారం, జూలై 31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పురగిరి క్షత్రియ పెరుక కుల సంఘం అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం మహముత్తారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు జారీ చేశారు. మండల అధ్యక్షునిగా తప్పిని రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గోళ్ల రమేష్, ఉపాధ్యక్షులుగా బుర్రి శ్రీనివాస్, రాంశెట్టి సదానందం, కోశాధికారిగా మేర్గు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా తిప్పని రవి, కార్యవర్గ సభ్యులుగా అర్శం లింగమూర్తి, ఎంగిలి రాజమల్లు, దుండ్ర మల్లయ్య, తిప్పని సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..పెరుక కుల ఐక్యత కోసం అందరూ ఒక్కటిగా కావాలన్నారు. కులస్థులు సామాజికంగా,ఆ ఇర్థకంగా బలోపేతం కావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామినేని రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కానుగంటి శ్రీనివాస్, సొంశెట్టి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుకూరి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్

**కాటారం, జూలై 31, ప్రభాతవార్త**

నూతన జాతీయ విద్యావిధానం-2020రద్దు చేయాలని నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 'ఛలో రాజ్‌భవన్' కార్యాక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహయ కార్యదర్శి బొడ్డు కిషోర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం 2020రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. కావున అధిక సంఖ్యలో తరలి వచ్చి ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొడ్డు నరేష్, బొడ్డు అంజి తదితరులు పాల్గొన్నారు.



## భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌పికి ఫిర్యాదు



**కాటారం, జూలై 31, ప్రభాతవార్త**

మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోతుల్వాయి శివారులో గల సర్వే నంబర్ 274/1/ఏ లో పొలంను గత 40సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు సిద్ధం మొండయ్య, సాయి కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కాగా గ్రామానికి చెంఇన కొంతమంది పంచాయతీ పెట్టి బెదిరించి హత్య ప్రయత్నం చేసి గత నెల 30 శుక్రవారం అర్ధరాత్రి పొలంలోకి అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపి భూమిని కబ్జా చేసినట్లు తెలిపారు. కాగా ఇట్టి విషయంపై చట్టరీత్యా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్‌పికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# సిద్ధాంత గ్రంథాల పరిశోధన ఫలితాలు విధాన నిర్ణయంలో ఉపయోగపడాలి



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :**

సిద్ధాంత గ్రంథాల పరిశోధనల ఫలితాలు, విధాన నిర్ణయంలో ఉపయోగపడాలి అని కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. డాక్టర్ భానోత్ రజిత తన సిద్ధాంత గ్రంథాన్ని "మిషన్ కాకతీయ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ - ఎ సోషియాలజికల్ స్టడీ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాన స్టేట్" ను పుస్తకరూపంలో తీసుకుని వచ్చి సీఎం కేసీఆర్‌కు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు చేతుల మీదుగా ఆవిష్కరించినందుకు ఆచార్య రమేష్ అభినందించారు. ఎన్నో సహజ వనరులు ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నిర్లక్ష్యానికి గురైన వ్యవసాయం, నీటివనరులపై దూరదృష్టితో అడుగులు వేస్తున్న క్రమంలో మిషన్ కాకతీయ దాని ప్రభావం గ్రామీణ తెలంగాణ సామాజిక, ఆర్థిక పరిస్థితిని సిద్ధాంత గ్రంథం ద్వారా తీసుకుని రావడం, గొలుసు కట్టు చెరువులు ధ్వంసమై పోయిన నేపథ్యంలో మిషన్ కాకతీయను రాష్ట్రం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా చేపట్టి తద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయుటంకోసం చేపట్టిన ప్రాజెక్టుపై పరిశోధకులు ముందు వచ్చి పరిశోధన చేయడం, దీనికోసం క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను అవగాహన, అంచనా వేయడం, చెరువులు, కాలువలు పునరుద్ధరణ, ముఖ్యంగా చెరువుల పూడికతీతపై ముఖాముకిగా సేకరించిన గణాంకాలు, దాని విశ్లేషణ ఫలితాలు విధాన నిర్ణయంలో ఉపయోగపడటం ద్వారా ఏమేరకు పెట్టుబడి దిగుబడి ఉత్పాదకత, ఎరువులు, పురుగుమందుల వినియోగం, భూగర్భ నీటిమట్టం పెరుగుదళ, దీంతోపాటు ఫలితాలను రాష్ట్ర స్టాటిస్టికల్ రిపోర్టు ద్వారా అంచనా వేయడం ద్వారా విధాన నిర్ణయంలో ఏ మేరకు ఈ సిద్ధాంత గ్రంథం ఉపయోగపడింది గమనించవచ్చు అని ఆచర్యా రమేష్ అన్నారు. సీఎం, రాష్ట్ర వైద్యశాఖ మంత్రి తన సిద్ధాంత గ్రంథ పుస్తకాన్ని ఆవిష్కరింప చేయడం అభినందనీయం అని, ఇతర పరిశోధకులకు మార్గదర్శకం కావాలని ఈసందర్భంగా డాక్టర్ భానోత్ రజితను అభినందించారు.




## డా.లక్ష్మారెడ్డి, డా.సుచరిత పాల్‌కు అభినందనలు తెలిపిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :**

కేయూలో కీలకమైన బోటనీ డిపార్ట్‌మెంట్ విభాగపు అధిపతిగా పదవి బాధ్యతలు స్వీకరించిన కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ లక్ష్మారెడ్డికి అదే విధంగా కేయూ హాస్టల్స్, మెస్ అడిషనల్ డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సుచరిత పాల్‌కు అభినందనలు తెలియచేస్తున్న కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్, ఆర్‌డి.ప్రసాద్, డాక్టర్ గడ్డం కృష్ణ, డా.చీకటి శ్రీనివాస్, డా.బ్రహ్మయ్య, మంజుల, సంతోష్, డా.శ్రీధర్‌రావు, డా.చంద్రశేఖర్, డా.సిహెచ్.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీద పార్కింగాయే.. ట్రాఫిక్ జామాయే..!

### అయినా పోలీస్ జాన్తానై!

**పరకాల- ప్రభాతవార్త:**

పరకాల పట్టణంలో రోడ్లమీద వాహనాలు నిలిపివేస్తుంటారు. ఆ దారిన వచ్చే వాహనదారులు వెళ్లడానికి అవకాశం లేకుండా పోతుంది. దాంతో ఏకదాటిగా హారన్ కొడూతేనే ఉంటారు. అయినా ఆ పర్కింగ్ చేసిన వారు ధీమాగా వాటిని జరిపే వరకు రోడ్డు వాహనాలు జామ్ అయిపోవాల్సిందే. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడే వాహనాలు నిలపడం వారికి ఆనవాయిగీతా మారింది. దుకాణాల ముందు వాహనాలను గంటల తరబడి వదిలి పోతారు. అభ్యంతరం చెబితే వారిని బెదిరించడం వారి వివేకానికి నిదర్శనం ఇక ఫోటో కాంప్లెక్స్ ప్రాంతంలో రహదారి కోసం వారు వదిలిన దారిలో ఉదయాన్నే వాహనాలు పార్కింగ్ చేసి రాత్రి వచ్చి తీసుకుపోవడం వారి రివాజు, అంతేగాకుండా పట్టణంలో కల్లు మండువ వీధిలో ఉద్యోగస్తులు, ఆవారాగాళ్లు వాహనాలను నిలిపి పార్కింగ్ స్థలంగా మార్చేసుకున్నారు. ఆ ప్రాంతంలోని గీత కార్మికులు, షాపుల యజమానులు అభ్యంతరం తెలిపినా వారినే బెదిరించడం వారి నైతికత అలాగే నిర్లక్ష్యంగా పార్కింగ్ చేసిన వాహనాలను పోలీసులు ఫోటోలు తీసుకొని చలాన్‌లు పంపిస్తే తప్ప మారరని ఆయా ప్రాంతాల వాసులు అంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరీ!

## ఉపాధ్యాయ- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి!

### -టిపియూఎస్




**పరకాల, జులై 31, ప్రభాతవార్త**

రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిన వీరస్వామిగౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతన పిఆర్‌సి ఏర్పాటు చేసి ఐఆర్‌ను వెంటనే మంజూరు చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పదోన్నతతి, బదిలీలు, చేపట్టాలన్నారు. 317 జీవో ప్రకారం ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకే అవకాశం కల్పించాలని పండిత్, పీఈటీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల బిక్షపతి, దేవునూరి శ్రీనివాస్, ఎత్తారి నర్సయ్య, భాను ప్రసాద్, పి.శ్రీనివాస్, కే.సాంబశివరావు, టి.రమేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి..ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### -మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

### -సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి



**ప్రభాతవార్త -హన్మకొండ**

వందలాది మందితో ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిరసనగా ధర్నా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామ పంచాయతీ ఉద్యోగులను దేవతలను, దేవుళ్లుగా పేర్కొని సముచితమైన డిమాండ్లను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. కరోనా సమయంలో జీవితాను పణంగా పెట్టి ప్రజలకు అత్యవసర సేవలను అందించడంలో గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్రంగా కృషి చేశారు. టిఆర్ఎస్‌లో నిర్ణయించిన కనీస వేతనం 19500 రూపాయలు జీవో 60 ప్రకారం స్వీపర్కు 15600, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్ డ్రైవర్స్ కారవాళ్లు బిల్ కలెక్టర్కు 19500 చెల్లించాలని విధి నిర్వాహణలో ప్రమాధవశాత్తు చనిపోయిన వారికి పదిలక్షల ఎక్స్‌గ్రేషియా రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా అత్యంత పేదరికంలో ఉన్న కార్మికులు ఇండ్లులేని వాళ్లకు గృహాలోఇ్మ కింద పది లక్షల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు కేటాయించాలని అదేవిధంగా అనారోగ్య పాలైన కార్మికులకు ఆరోగ్య ఇన్సురెన్స్ చెల్లించాలని అదేవిధంగా ఇప్పటికే గత 26 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా జీతాల నుండి తొలగిస్తామని ప్రత్యామ్నాయ సిబ్బందిని నియమిస్తామని పేర్కొనడం సిగ్గు చేటన్నారు. ఈ మహాధర్నాలో ఆనందం మల్లారెడ్డి, రవీందర్, సారయ్య, బండి రమేష్, రవి, మాట్ల భాస్కర్, చిరంజీవి, నరేష్, వెంకటస్వామితో పాటు ఏఐటియూసి జిల్లా నాయకత్వం మద్దెల ఎల్లేష్, ఓదేలు, మునగాల బిక్షపతి, శంకర్నాయక్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**ప్రభాతవార్త- హన్మకొండ:**

ఇటీవల కురిసిన వర్షాల వల్ల హన్మకొండ వెయ్యి స్థంబాల గుడి ప్రాంతంలో ప్రమాదవవాత్తు కరెంట్ షాక్‌తో మృతిచెందిన ఉట్ల ప్రేమ్‌సాగర్ కుటుంబాన్ని హన్మకొండ బిజెపి అధ్యక్షులు రావు పద్మ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో రెండోవిడత ఇంజనీరింగ్ కౌన్సిలింగ్



**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 31 ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలలో కన్వీనర్ కోటకింద రెండోవిడత సీట్ల కేటాయింపు కోసం సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండవ విడత ఇంజనీరింగ్ కౌన్సిలింగ్ ప్రారంభమైంది. ఈ కౌన్సిలింగ్ ఆగస్టు రెండవ తేదీ వరకు కొనసాగుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్నఐలయ్య తెలిపారు. రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభించి వెరిఫికేషన్ సర్టిఫికెట్ అందచేసిన ప్రిన్సిపాల్ ఈసందర్భంగా మాట్లాడుతూ కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కౌన్సిలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తమతమ ఒరిజనల్ సర్టిఫికెట్లను వెంట తీసుకుని రావాలని ఆయన తెలిపారు. కౌన్సిలింగ్ నిర్వహణ అధికారులు డాక్టర్ అంజన్‌రావు, డా.రహమాన్, డా.సుధీర్, డా.నహీదా పాల్గొన్నారు.

## ధ్వంసమైన రోడ్డును పరిశీలించిన ఎంపిపి



**రాయపర్తి, జులై 31, ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొండూరు చెరువు మత్తడి పోయడం వల్ల స్మశాన వాటికకు పోయే రోడ్డు ద్వంసం కాగా అట్టి రోడ్డును ఎంపిపి జినుగు అనిమిరెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయనతో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, కొలన్‌పల్లి పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక సర్పంచ్ కర్ర సరిత రవీందర్‌రెడ్డి, పీఆర్‌ఏఈ ప్రియ, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, కొమ్ము కుమార్, గుంటుక నగేష్ దితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?



**-రేవూరికి కాంగ్రెస్ పార్టీ నాయకుల సవాళు**

**నర్సంపేట, జులై 32, ప్రభాతవార్త**

రైల్వే కాంట్రాక్టుల కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరి రాజకీయ పబ్బం గడుపుతున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికార పార్టీని విమర్శించకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేయడం వారి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్‌లు మాట్లాడుతూ టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధికి ప్రస్తుత బిజెపి నాయకులు అయిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ఏమి సంబంధం అని అధికార పక్షాన్ని ప్రశ్నించకుండా మాధవరెడ్డి గెలుపు చేరువలో ఉన్నారని గమనించిన రేవూరి ప్రకాష్ రెడ్డి తన రాజకీయ ఉనికి చాటుకోవడం కోసం మాధవరెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రోజుల్లో రంగయ్య చెరువు రిజర్వాయర్కు 300 కోట్లు 365 హైవే ఏర్పాటుకు మరియు మోడల్ స్కూల్,సక్సెస్ స్కూల్‌ల నిర్మాణానికి కృషి చేసింది మాజీ శాసనసభ్యులు మాధవరెడ్డి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని పాకాల సీసీ లైనింగ్ మాధన్నపేట సిసి లైనింగ్‌తో పాటు నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అని గుర్తు చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని పాకాల సీసీ లైనింగ్ మాధన్నపేట సీసీ లైనింగ్‌తో పాటు నియోజకవర్గ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అని గుర్తు చేశారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్‌చేశారు. రేవూరి ప్రకాష్‌రెడ్డికి విజ్ఞత బాధ్యతగల రాజకీయ నాయకుడు అయిఉంటే అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీని స్థానిక శాసన సభ్యులను విమర్శించాలే తప్ప ప్రతిపక్ష పార్టీ నాయకుడైన మాధవరెడ్డిని విమర్శించడం అవివేకానికి నిదర్శనం అని చదువు ఎక్కువైతే ఉన్న మతి పోయినట్లు వారు వ్యవహరిస్తున్నారని నేటి రోజున వారు ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో 10 శాతం మంది కూడా కార్యకర్తలు లేరని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారి పార్టీ శక్తి ఎంతో వారి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. 610 జీవో చైర్మన్‌గా ఉండి ఉద్యోగాల రికార్డులు అప్పగించకుండా తెలంగాణ నిరుద్యోగులకు ద్రోహం చేశారని, భవిష్యత్తులో మాధవరెడ్డిపై తప్పుడు ప్రసంగాలు చేస్తే మాధవరెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరని తగిన గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, మహిళా పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ, కొలువుల వెంకటేశ్వర్లు, పంబి వంశీ, రాజేశ్వరరావు, గంధం నరేందర్, ఓర్సు సాంబయ్య, నాడెం నగేష్, రామగోని శ్రీనివాస్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, గిరగాని రమేష్, శ్రీరామోజు మురళీ, గొర్రె నవీన్, బాణాల శ్రీనివాస్, ఓర్సు శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, కటారి ఉత్తమ్, మైదం రాకేష్, కుమార్, జన్ను మురళీ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిక

**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**



మండలంలోని కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని మండల ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామిలు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి, ముద్దునూరు ప్రభాకర్, పల్నాటి స్వామి, భక్కి శ్రావణ్కుమార్, నాంపల్లి రాజు, జాటోతు రాజు, గుగులోతు తారాచంద్, నూనావత్ బాబు, అజ్మీర సార్య, జాటోతు వీర్య, జాటోతు కోబల్‌లు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట రామనర్సయ్య, సర్పంచ్ భూసరమా, అవోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు రమేష్, సీనియర్ నాయకులు, జాటోతు బాలు, జాటోతు సదర్‌లాల్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పోతరాజు కట్టయ్య, మద్దూరి బాబు, సొసైటి డైరెక్టర్ సొంటి లక్ష్మణన, ఉపసర్పంచ్ వీరపాక స్వామి, వార్డు మెంబర్లు పోతరాజు, కుమారస్వామి, కోరి రాము, యూత్ అద్యక్షులు కసుభాద అనిల్‌కుమార్, ఏమ్మ, రమేష్‌లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు చెక్కులు పంపిణి చేయాలి

**- ఐదు నెలలు గడుస్తున్నా రైతులను పట్టించుకోని ప్రభుత్వం**

**నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త**



పంట నష్టపోయిన రైతులకు వెంటనే చెక్కులను పంపిణి చేయాలని ఐదు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఎస్టీ సె ల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ అన్నారు. గత ఐదు నెలల క్రింద అకాల వర్షానికి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గానికి వచ్చి నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని భరోసా ఇచ్చి పోయిన విషయం అందరికీ తెలిసిందే. కానీ సుమారు ఐదు నెలలు గడుస్తున్నా కనీసం ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏ రైతుకు రాలేదు. దయచేసి అయ్యా ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గ రైతుల మీద ప్రేమ ఉంటే తక్షణమే పంట నష్టపరిహారాన్ని చెల్లించవల్సిందిగా కోరుతూ నర్సంపేట నియోజకవర్గంలో రైతులకు ఇచ్చిన హామిని తక్షణమే అమలు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని నష్టపోయిన రైతుల అకౌంట్లో లేదా చెక్కుల రూపంలో పంట నష్టపరిహారాన్ని చెల్లించల్సిందిగా కోరారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి

**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**



పశువుల్లో ఎదురయ్యే అనారోగ్య సమస్యలను ప్రభుత్వ పశువైద్య శిబిరాల ద్వారా నివారించుకొని ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలని మండల పశువైద్యాధికారి డా.ఎస్.శ్రీలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పశువులకు గాలికుంటునివారణకు టీకాలు, నట్టల నివారణ మందులను నేటి నుండి 29-08-2023 వరకు రంగాపురం, కొత్తూరు, రాగంపే, ఖానాపురం, బుదరావుపేట, మంగళవారిపేట, మనుబోతులగడ్డ, ఆయోగ్యనగర్, అశోక్‌నగర్, దబీర్‌పేట, కీర్యతండా గ్రామాలలో పంపిణి చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తొలిమెట్టు శిక్షణను విజయవంతం చేయాలి

**చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త**



తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోర్సు డైరెక్టర్ మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండలంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఆగస్టు 2 నుండి జరిగే మండల స్థాయి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్లానింగ్, మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులపై ఆగస్టు 2 నుండి 8 వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని నోడల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరు సబ్జెక్టుల వారిగా శిక్షణకు హాజరయ్యే విధంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తెలియజేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మండలంలోని కెజిబివి పాఠశాలలో ఆగస్టు 2న ఉదయం 9గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు హాజరయ్యే ఉపాధ్యాయులు టెక్స్ బుక్స్, టీఎల్ఎం మెటీరియల్‌తో పాటుగా లంచ్‌బాక్స్ కూడా తెచ్చుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.జి రాయపురెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, రజిని, రిసోర్స్ పర్సన్‌లు యాకయ్య, సుభాష్, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్, రవి, సాంబయ్య, ఎంఆర్‌సి సిబ్బంది, అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పిలు సంపత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి శివకుమార్

**నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త**



యూత్ కాంగ్రెస్ వంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి శివకుమార్ నెక్కొండ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ బండి శివకుమార్‌ని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు శివసేనారెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన నాయకత్వానికి తన నియామకానికి సహకరించిన దొంతి మాధవరెడ్డికి, పిసిసి నెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీలు లక్ష రూపాయల ఆర్థికసాయం పథకంను వినియోగించుకోవాలి

**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**



ఖానాపురం మండల మైనార్టీలు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని వినియోగించుకోవాలని మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కే మస్తాన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ మైనార్టీలు ఆర్థికంగా ఎదగడం కోసం పూర్తి సబ్సిడతో యూనిట్స్ నెలకొల్పడానికి లక్ష రూపాయలు నగదు సహాయం చేయబోతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు ఈ నెల 31 నుండి ఆగస్టు 14 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సమాచార హక్కు కోసం లోకాయుక్తకు ఫిర్యాదు

**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**



వ్యవసాయ శాఖ, రెవిన్యూశాఖ, ఎక్సైజ్ శాఖల సమాచారం కోసం లోకాయిక్త సంస్థకు స్థానిక నర్సంపేట కోర్టులో ఫిర్యాదు చేసినట్లు సమాచార హక్కు పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఇంచార్జి పూర్ణకుమార్‌లు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలు వారు చెప్పిన విధంగా ఉన్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం చెన్నారావుపేట మండలం జల్లి రావికుంటచెరువు అన్యాక్రాంతం అవుతుందని స్థానిక తహసీల్దార్ ఆర్డీవో, కలెక్టర్‌కు నీటి పారుదల శాఖ అధికారులకు సైతం చెరువు శిఖం హద్దుల గురించి సమాచారం అడిగామన్నారు. ఇదిలా ఉంటే సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేయడమే కాకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని దీంతో సుమారు 16 ఎకరాల 37 గుంటల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి అన్యాక్రాంతం అయిందన్నారు. ఇట్టి విషయమై లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేదన్నారు. ఇట్టి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన లోకాయుక్త అధికారులతో పాటు ఆయా శాఖా అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక కోర్టులో అప్పులు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు జిల్లా న్యాయ శాఖ ఇంచార్జి షేక్ రహిమోద్దిన్, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జాటోతు యాకుబ్ చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షులు పూస సుదర్శన్, ఆర్టీఐ నర్సంపేట సభ్యులు రంజిత్‌లు ఉన్నారు.

# వాహనాల ముమ్మర తనిఖీలు

**వెంకటాపురం(నూగూరు), జూలై 31, ప్రభాత వార్త:**

మవోయిస్టుల వారోత్సావాలు కోనసాగుతున్న నేపద్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిపై విస్తృత తనీఖీలు చేపట్టారు సోమవారం నాడు పాలెం సమీపంలో ఎస్సై అశోక్ అద్వర్యంలో వాహన తనీఖీలు నిర్వహించారు మండల కేంద్రానికి వచ్చే వాహనాలు నిలిపి వివరాలు అడిగి తెలుసుకున్నారు అనుమానితుల



వివరాలుసేకరించారు సరైన దృవపత్రాలు ఉన్నాయో లేవో పరిశీలించి దృవపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు వాహనదారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని లేనిచో వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అన్నారు. అనంతరం మండల వ్యాప్తంగా మవోయిస్టుల ఫోటోలతో కలిగిన అన్ని ప్రధాన కుడలిలలో అంటించారు ఇందులో ఉన్న వ్యక్తులు ఎవరైన తరసపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు వివరాలు అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతాం అని గ్రామాల్లోకి కోత్త వ్యక్తులు వచ్చిన ఇందులో ఉన్న ఫోన్‌నెంబర్లకు సమాచారం అందించాలన్నారు ఈకార్యక్రమంలో అయనతోపాటు స్దానిక సిబ్బంది, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గోన్నాయి.

# ఆర్థిక సాయం అందించాలని గిరిజనుల వినతి

**ఏటూర్‌నాగారం, జూలై 31, ప్రభాతవార్త:**

స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలువురు గిరిజనులు ఆర్థిక సహాయం అందించాలంటూ పీవో అంకిత్‌కు వినతిపత్రాలు అందజేశారు. గోవిందరావుపేట్ మండలంలోని పస్ర నాగారం గ్రామానికి చెందిన గొంది నర్సయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు కరంట్ మోటార్, పైపులు, స్టాటర్, కొట్టుకుపోయాయని ఆర్థిక సహాయం అందించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఏటూర్‌నాగారం మండలంలోని సల్వాక గ్రామానికి చెందిన తాటి వెంకన్న దుక్కిటెద్దులు జంపన్న వాగు వరద ఉధృతికి కొట్టుకుపోయాయని, ఆర్థిక సహాయం అందించాలని, తాడ్వాయి మండలంలోని కామారం గ్రామానికి చెందిన కర్నపెల్లి గణేష్ ఎంఎస్ఎంఇ పథకం ద్వారా సెంట్రింగ్ యూనిట్ ఇప్పించాలని, మంగపేట మండలంలోని బోర్‌నర్సాపూర్ గ్రామానికి చెందిన మౌనిక ఎంఎల్‌టి పూర్తి చేశానని, ఏరియా హాస్పిటల్‌లో ఉద్యోగం ఇప్పించాలంటూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు




గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో దామోదర్ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం నందు ఆరోగ్య శిబిరం

**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూర్ పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నందు సోమవారం ఆరోగ్య శిబిరం నిర్వ హించడం జరిగింది. ఇందులో భాగంగా కండ్ల కలకలతో బాధపడుతున్న 42 మంది విద్యార్థులను పరిశీలించి సరైన మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరు వైద్యాధికారి డాక్టర్ సుమలత, శారద సిహెచ్ఓ, భాగ్య ఏఎన్ఎం, కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పసరలో వరద బాధితులకు రెడ్ క్రాస్ సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలోని పసర గ్రామంలో గత వారం కురిసిన భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదలలో నష్టపోయిన కుటుంబాలకు సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర పాలక మండల సభ్యుడు కొత్తపల్లి ప్రసాదరావు 10 కుటుంబాలకు వంట సామాగ్రి టార్పలినిను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, విలువైన సామాగ్రిని సురక్షిత రపాంతాలలో ఉంచుకోవాలని, ప్రమాదాలు ఏర్పడే సమయాలలో ప్రజలు చుట్టుపక్కల వారిని గహనించి సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో సహాయపడాలని ఆయన ప్రజలకు సూచించారు.

## వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**



వారోత్స వాల నేపద్యంలో మండలంలో స్థానిక ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నారు. మండలంలోకి కొత్తవారు అనుమానితులు కనిపిస్తే వివరాలు తెలుసుకొని ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవరం మావోయిస్టులు ఫోటోలతో కూడిన గోడ పోస్టర్లను పలు గ్రామాల్లో అతికించారు. గొట్టికోయగూడాల్లోను, అనుమానిత గ్రామాల్లో ఎప్పటికప్పుడు సోదాలు నిర్వహిస్తున్నారు. మండలంలో అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలకు సూచించారు.

## తెగిన రోడ్లకు ప్రగతి బాటలు..!

**-నార్లాపురం, గుండ్లవాగు రోడ్లకు మరమ్మత్తులు**

**-నాలుగు రోజులుగా నిలిచిన వాహనాల రాకపోకలు**

**మేడారం, ప్రభాతవార్త :**



తెగిన రోడ్లకు ప్రగతి బాటలు వేస్తున్నారు. కుండపోత వర్షాలకు నార్లాపురం సమీపంలోని రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఎలాంటి వాహనాలు వెళ్లలేకుండా పోయింది. పసరా సమీపంలోని గుండ్లవాగు వంతెనకు చివరిలోని రోడ్డంతా ధ్వంసం అయ్యి పెద్ద కందకం ఏర్పడింది. వాహనాలు నడవలేని విధంగా మారింది. జంపన్నవాగు పొందడంతో రోడ్డంతా కొట్టుకుపోయాయి. పెద్ద కందకంగా మారింది. వరద ముంపు ఏరియాల్లో రెండు రోజులుగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పర్యటించి పరిశీలించారు. ఆర్ అండ్ బీ అధికారులు మండల ప్రత్యేకాధికారి అలెం అప్పయ్య తహసిల్దార్ ములకనూరి శ్రీనివాస్, ఎంపీడీవో కొట్టుకుపోయిన రోడ్లను సందర్శించారు. సంబంధిత శాఖ అధికారులతో మరమ్మత్తు పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. రోడ్లు ధ్వంసం అయిన గ్రామాలలో చిప్స్, మొరం పోసి తాత్కాలికంగా పనులు చేపట్టారు. వాహనాల రాకపోకలు యధావిధిగా నడుస్తున్నాయి. పసరా నుండి తాడ్వాయి మధ్యలో పెద్ద వాహనాలు మినహా ప్రయాణికులను చేరవేసేందుకు చిన్న వాహనాలు నడుస్తున్నాయి. అదికారులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు యాదిరెడ్డి, ఏఈ ప్రమోద్‌కుమార్, తమ సేవలను అందించకుంటూ ఎంతో కృషి చేశారు.

## గంపోనిపల్లి ముంపు ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:**



మండలంలోని నల్లగుంట గ్రామంలోని గంపోనిపల్లి గ్రామంలోకి భారీ స్థాయిలో నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడ గ్రామప్రజలకు గ్రామ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు ముడుంబై వంశీ కృష్ణామాచార్యులు దాతగా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులను పురోహితులు, గ్రామసర్పంచ్ మందల సుచరిత శ్రీధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ భూక్యా శంకర్, మందల మధుకర్‌రెడ్డి ప్రజలకు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా శంకర్, పంచాయతీ కార్యదర్శి రజిత, మధుకర్‌రెడ్డి, గ్రామ వార్డు మెంబర్ గంప నర్సింగం, మేకల విజయ్‌కుమార్, చుక్క ప్రభాకర్, మందల ప్రణయరెడ్డి, మధుకర్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ముంపు భాధితులకు అండగా ఉంటా

**ఎమ్మెల్యే పోదెం వీరయ్య**

**వెంకటాపురం(నూగూరు), జూలై 31, ప్రభాతవార్త:**



మండల పరిధిలో ఇటీవల కురిసిన భారీవర్షాలకు వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం నాడు భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య పర్యటించారు. ముంపుకి గురైన వెంగళరావుపేట, టేకులబోరు, తుర్సా వాని గూడెం, గోల్లగూడెం గ్రామాల్లో భాదితులతో అయన నేరుగా మాట్లాడారు ఏటా ముంపుకి గురి అవుతున్న గ్రామస్తులు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకోచ్చారు ప్రతిసంవత్స రం వరదల సమయంలో బిక్కుబిక్కు మంటు గడపాల్సి వస్తుంది అని తమ సమస్యకు శాశ్వత పరిష్కరం చూపాలని వారు కోరారు దీనిపై స్పందించిన అయన వరదభాదితుల విషయంలో ప్రభుత్వం చిన్నచూపుతో వ్యవరిస్తుంది అని ఏటా ఇల్లు మునుగుతున్న పట్టింపు లేదని దీనిపై వచ్చే అంసెంబ్లీలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాను అన్నారు. ముంపు భాదితులు కోరినట్లు ఇంకో ప్రాంతంలో ఇళ్ళ స్దలాల మంజూరు చేపించి ఇళ్ళు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వంపై వత్తిడి తెస్తాను అన్నారు బాధితులు ఎవరు అద్దైర్యపడద్దు అని అందరికి అండగా ఉంటా అని వారికి హామీఇచ్చారు. మండల కేంద్రానికి వచ్చే రహదారి ఇటీవల కురిసిన భారీవర్షాలతో ద్వంసం అయింది అని దానిని వెంటనే మంమత్తులు చేపట్టాని సంబందిత శాఖ అధికారులను అదేశించారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షుడు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, నల్లాపు దుర్గాప్రసాద్, చిడెం సాంబశివరావు, రమేష్, భాస్కర్, యాలం సాయి తదితరులు పాల్గోన్నారు.

## గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్**

**ఏటూర్‌నాగారం, జూలై 31, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్దులు, నిరుద్యోగులు గ్రంథాలయంలో ఉన్నటువంటి పలు పుస్తకాలను పఠనం చేసుకోవడం ద్వారా మంచి భవిష్యత్ ఉంటుందని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసకోవాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కార్యక్ర మంలో ఐటిడిఏ పీవో అంకిత్ గ్రంథాలయానికి అందజేసిన నూతన పుస్తకాలను లైబ్రరీ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ సేవలు మరింత చేరువచేసేలా ఉండాలనే కాంక్షతో గ్రాంథాలయ పరిస్థితిని ఐటిడిఏ పీవో అంకిత్ దృష్టికీ తీసుకెళ్లగా తక్షణమే స్పందించి గ్రంథాలయ అభివృద్ధికి ఫర్నీచర్ మరియు పుస్తకాలు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పీవోకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రూఫ్ -2, గ్రూఫ్ -4, మరియు తెలంగాణ చరిత్ర లతో పాటు అన్ని రకాలతో కూడిన స్టడీ మెటిరీయల్స్ ఈ రోజు నుండి అందుబాటులో ఉంటాయని, పాఠకులు సద్వినియోగించుకోవాలని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న అభ్యర్థులు, విద్యార్థినీ, విద్యార్థులు ఈ పస్తకాలను వినియోగించుకోవాలని అన్నారు. అలాగే గ్రంథాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

**ఏటూర్‌నాగారం, జూలై 31, ప్రభాతవార్త:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు ముంపుకు గురైన ఏటూర్‌నాగారంలోని లోతట్టు ప్రాంతాలను స్థానిక సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రోడ్లు, మరియు కాలువలపై పారిశుధ్య కార్మికులు బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లుతున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా తగు నివారణ చర్యలు చేపట్టారు. నీటి నిల్వలు గుర్తించి తగు చర్యలు తీసుకుంటన్నారు.

## పలు శాఖలపై కొనసాగిన సమీక్షా సమావేశం



**చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త**
వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, చేపట్టబోయే కార్యక్రమాలపై సోమవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు చెన్నారావుపేట రైతు వేదికలో ఎంపిడివో భారతి ఆధ్వర్యంలో సమావేశం కొనసాగించారు. ముఖ్యంగా పండ్లతోటలు, కూరగాయల పెంపకం, సీజనల్ వ్యాదులు, పారిశుద్ధ్య నిర్మూళన మొక్కలు నాటే కార్యక్రమం ఉపాధిహామి సోషల్ ఆడిట్‌పై సమీక్షా నిర్వహించారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు పాల్గొని పనితీరును వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ఉద్యానవన శాఖలో రైతులకు అందుబాటులో ఉన్న పథకాలు, సబ్సిడీ వంటి వాటి గురించి ఆ శాఖాధికారిని జ్యోతి, ఏవో సూర్యనారాయణలు వివరించారు. అలాగే ఉపాధిహామి పనితీరు ఎలాంటి కార్యక్రమాలు అమలు అవుతున్నాయో వాటి గురించి ఏపివో అరుణ వివరించారు. కాగా సీజనల్ వ్యాదులు పారిశుద్ధ్య నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలపై వైద్యాధికారిని డా.సరోజ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రస్తుతం ఈ నాలుగు అంశాలు ఎంతో కీలకమన్నారు. ఆయా శాఖల సిబ్బంది సమన్వయంతో అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ అమలు జరిగేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆగస్టు 1 నుండి జరిగే హరితహారంలో అందరు భాగస్వాములు కావాలన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు తమ లక్ష్యాన్ని చేరుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**కోల్‌బెల్ట్, జూలై 31, ప్రభాతవార్త**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయబడిన 31 పాఠశాల ప్రధానోపాద్యాయులు, సహాయక ఉపాద్యాయులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమంను సోమవారం జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల సమగ్ర స్వరూపం తెలియజేసేందుకు కేంద్రం ఈ కార్యక్రమంను అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ బడుల్లోని వివరాలు, విద్యా ప్రమాణాలు, ఇతర సమస్యల స్వరూపం తెలిసేలా చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ కాయిత లక్ష్మణ్, సెక్టోరియల్ అధికారులు కిషన్‌రావు, రాజగోపాల్, కర్ణాకర్, రిసోర్సు పర్సన్‌లు రామక్రిష్ణ, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.



## చదువుతోను ఉజ్వల భవిష్యత్ : తహశీల్దార్



**నెల్లికుదురు, జులై 31, ప్రభాతవార్త**
నేటి పోటీప్రపంచంలోనే చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉందని, విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని భావిభారత పౌరులుగా రాణించాలని స్థానిక తహశీల్దార్ యోగేశ్వర్‌రావు కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలకు సూచించారు. సోమవారం ఈ మేరకు పాఠశాల పరిసరాలను స్థానిక ఎంపిడిఓ శేషాద్రీ, ఎంఈఓ గుగులోతు రామునాయక్, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డిలు పాఠశాల ప్రిన్సిపాల్ ఇల్లందుల సుమలత ద్వార పాఠశాలకు కావల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....భవనం స్లాబ్ లీకేజీలు ఉన్నందున నీరు కారకుండా లీకేజీ సమస్యను తీర్చాలని, పాఠశాల పరిసరాల్లో నీరు నిల్వ ఉంటున్నందున నీరు నిల్వఉంకుండా పాఠశాల గ్రౌండ్‌ను సమానం చేయాల్సి ఉందన్నారు. అదేవిదంగా ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ప్రవారిగోడ కూలిపోయిన నేపద్యంలో వీలైతే గ్రామపంచాయతీ నిధులనుండి ప్రవారిగోడ కూలిన స్థానంలో నూతన ప్రవారిగోడ నిర్మాణం చేపడుతే బాగుంటుందని పక్కనే ఉన్న సర్పంచ్ యాదగిరిరెడ్డికి సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో మమేకమై చదువు ప్రాముఖ్యతను, విద్యార్థులకోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.

## ప్రమాధ నివారణకు చర్యలు చేపట్టాలి



**మహబూబాబాద్, జూలై 31, ప్రభాతవార్త**
నష్టాన్ని ఊహించగలికి ప్రమాధ నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో వివిధ శాఖల ప్రత్యేక అధికారులతో మండలాల అధికారులతో ఇటీవల కురిసిన వర్షాలకు వరద ప్రాంతాలలో బృందాలుగా పనిచేసి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినందున వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దామరకుంటలో భారీ వర్షాలకు చిక్కుకున్న 25కుటుంబాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంలో సాహసోపేతమైన ప్రతిభను కనభర్చిన మున్సిపల్ సిబ్బంది తప్పెట్ల శ్రీకాంత్, కాగితం శ్రీను, బిఆర్ఎస్ నాయకులు డి.శంకర్, అంబాల శివ లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో విపత్తులు కలిగిన సందర్భాలలో మండల కేంద్రాలలో ఉంటూ సిబ్బందితో పనిచేపించడానికి ప్రజలకు ఇటువంటి పరిస్థితులలో ప్రాణ, ఆస్థి నష్టం వాటిళ్లకుండా ముందు జాగ్రత్తగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలని అటువంటి ప్రనాళికలను రూపొందించి కిందిస్థాయి అధికారులకు అందుకు సంబందించిన సమాచారాన్ని వివరాలను ముందుగానే సేకరించి ఆ పనిని ఆచరణలో పెట్టాలన్నారు. జిల్లాలో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టులు దుర్భరంగా ఉన్నవాటి వివరాలను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రాణాలను తెగించి ఇతరుల ప్రాణాలను, ఆస్తిని కాపాడడం అనేక ఒక గొప్ప సాహసమని వారి సాహసాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డెవిడ్, జెడ్పీసీఈవో రమాదేవి, ఎన్‌పిడిసిఎల్ ఎస్.సి నరేష్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ జోక్యం లేకుండా దళితబందును అమలు చేయాలి

**ప్రభాతవార్త- హన్మకొండ:** రాజకీయ జోక్యం లేకుండా దళితబందు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ల ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత హన్మకొండ ఏకశిల పార్కు నుండి ర్యాలీగా బయలు దేరి కలెక్టరేట్ కార్యాలయం ముందు భైఠాయించారు. ఈ దర్నా కార్యక్రమానికి హాజరైన దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టి దళితబంధువు పథకం అమలు చేయడంలో చిత్తశుద్దిని ప్రదర్శించడం లేదన్నారు. అంగబలం, ఆర్ధికబలం ఉన్న ఎమ్మెల్యేల అనుచర వర్గాలను సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఎంపిక చేసే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ చేరవల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంగి ఎలేందర్, జన్ను రవి, హనుమకొండ జిల్లా అద్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రెంటాల దేవా తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఉద్యానవన అధికారి



**రేగొండ, జూలై 31 ప్రభాతవార్త**
గత మూడు రోజుల క్రితం వచ్చినటువంటి వరదల ఉదృతి మండలంలోని ఉద్యాన పంటలకు నష్టం మిగిల్చింది. దీంతో దీంట్లో భాగంగా బాగిర్థిపేట శివారులోని శ్రీరాముల రఘుపతి అనే రైతు బొప్పాయి తోట వరదల కారణంగా మొత్తం నేలమట్టం అయింది. దీంతో దెబ్బతిన్న పంటను పరిశీలించారు. దీనికి సంబంధించి నష్టాన్ని అంచనా వేసి తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి పంపిస్తామన్నారు.

## భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా రామోజు



**ప్రభాతవార్త ప్రతినిధి- జయశంకర్ భూపాలపల్లి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా రామోజు రమేష్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కాగా, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొంది ఆయన భూపాలపల్లికి వచ్చారు. 1989లో ఎస్సైగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. మధిర, దమ్మపేట మణుగూరు, అశ్వరావుపేట, చింతూరులో ఎస్సైగా పని చేశారు. అలాగే భద్రాయలం, చింతూరులో సీఐగా పని చేశారు. ప్రస్తుతం హైదరాబాద్, చౌటుప్పల్, ట్రాఫిక్ ఖమ్మం రూరల్‌లో పని చేశారు. అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖాకీ ఔదార్యం.!

**రోడ్డు ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తరలింపు**

**చిట్యాల సీఐకి వెల్లువెత్తుతున్న అభినందనలు**

**భూపాలపల్లి, జూలై 31 ప్రభాతవార్త**
ఓ పోలీస్ అధికారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడిని ఆసుపత్రికి తరలించి ఔనత్యాన్ని చూపారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ సీఐ వేణుచందర్ విధి నిర్వహణలో భాగంగా సోమవారం భూపాలపల్లి కోర్టుకు వస్తున్నాడు. ఈ క్రమంలో మంజూర్‌నగర్‌లో మార్గం మద్యలో ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఎదురుగా కుక్క అడ్డువచ్చింది. దీంతో కిందపడిపోయిన సదరు వ్యక్తికి స్వల్పంగా గాయాలయ్యాయి. అది గమనించిన సీఐ వెంటనే వాహనాన్ని అపి.. తన గన్‌మెన్ అశోక్‌తో కలిసి ఆటోను రప్పించి దగ్గరుండి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించారు. తదుపరి ఆసుపత్రి వైద్యుడితో కూడా మాట్లాడి మెరుగైన చికిత్స అందించారు. ఇదీ గమనించి అక్కడి పరిసర ప్రాంతాల ప్రజానీకం సీఐని అభినందనలతో ముంచెత్తారు.



# వరదల వల్ల ఏర్పడిన నష్టాన్ని అంచనా వేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి

### వివిధ విభాగాలతో వరద నష్టంపై సమీక్ష సమావేశం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ నగరంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరద వల్ల ఏర్పడిన నష్టాన్ని అంచనా వేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌ల్లో బల్దియాకు చెందిన ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, రెవిన్యూ, శానిటేషన్, డిఆర్‌ఎఫ్ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగరంలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురికావడం జరిగిందని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నాయని జరిగిన నష్టానికి సంబంధించి ఏఈల వారిగా సంబంధిత స్థానిక కార్పొరేటర్‌ల సహకారంతో డివిజన్ల వారిగా పూర్తి నష్టాన్ని అంచనా వేసి నివేదిక తయారు చేసి అందిస్తే ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, శిథిలావస్థలో ఉన్న భవనాలు, అత్యంత ప్రమాధకరంగా ఉన్న నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది గుర్తించాలని బల్దియాకు చెందిన బిల్ కలెక్టర్లు రెవిన్యూ సిబ్బంది, వరద ముంపు ప్రాంతాల్లో సంయుక్తంగా సర్వే నిర్వహించి ఏరియా డివిజన్ల వారిగా దెబ్బతిన్న ఇళ్ల సమగ్ర సమాచారాన్ని అందజేయాలని, వరద ముంపునకు గురైన ఏరియాల్లో వైద్య శిబిరాలు కొనసాగించేలా వైద్య, ఆరోగ్య శాఖ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి కొనసాగించేలా చూడాలని, జేసిబిలను సమయానుకూలంగా ఆయా డివిజన్లకు పంపిస్తూ స్థానిక కార్పొరేటర్లతో సమన్వయం చేస్తూ ప్రణాళికలు సిద్ధం చేయాలని 2020 సంవత్సరంలో వరదలు సంభవించిన నేపథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీ సూచనల మేరకు చేపట్టాల్సిన అభివృద్ధి పనులు కొనసాగుతున్నందున అట్టి పనులే ఏ దశల్లో కొనసాగుతున్నాయో ఆ పనులు పురోగతిని మేయర్ అడిగి తెలుసుకున్నారు. ముంపు ప్రాంతాల్లో అధిఆకరులు పర్యటించే క్రమంలో స్థానిక కార్పొరేటర్లతో కలిసి డివిజన్‌లలో దెబ్బతిన్న డ్రైన్‌ల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, బల్దియా పరిధిలోని వివిధ నియోజకవర్గాల వారిగే కొనసాగుతున్న అభివృద్ధి పనుల సంబంధిత సమాచారాన్ని అందజేయాలని విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ప్రస్తుతం ఉన్న డిఆర్‌ఎఫ్ బృందానికి సమాంతరంగా 27 మందితో మరో విపత్తు ప్రతిస్పందన దళం (డిఆర్‌ఎఫ్)ను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, ఆర్‌డిఎఫ్‌వో పాపయ్య, ఎస్‌ఈలు ప్రవీణ్‌చంద్ర, కృష్ణారావు, సిహెచ్‌వో శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, డిఎఫ్‌వో శంకర్ లింగం, డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, పన్నుల అధికారి జోనా, డిసిపి ప్రకాష్‌రెడ్డి, ఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





# వరంగల్ వార్త

# నిరుపేదలకు వరంగా సీఎంఆర్‌ఎఫ్

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

నిరుపేద ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలస్తుందని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ మట్టేవాట ప్రాంతానికి చెందిన ఉలి ఉపేందర్ అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యే నన్నపునేని వారికి సీఎం సహాయనిధి ద్వారా లక్ష రూపాయల చెక్కును నిన్న రాత్రి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ స్వామిగౌడ్, బాలిన సురేష్, కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

# పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన డిసిసిబి మాజీ చైర్మన్ జంగా



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11వ డివిజన్‌కు చెందిన పందికొండ లక్ష్మి, షరియా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని భరోసా కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, అధ్యక్షుడు పందికొండ శివరాజు, 11వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ రాహత్‌పర్వీన్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఖాజాపాషా, వరంగల్ సిటీ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ జమీరుద్దీన్, డిస్ట్రిక్ మైనార్టీ వైస్ చైర్మన్ సీనియర్ నాయకులు పై.భాస్కర్, మహమ్మద్ రబ్బాని, సయ్యద్ అస్గర్‌అలీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ లో దేశాభివృద్ధి కీలకం

## 103 భాగాలకు చేరిన మన్ కీ బాత్ దారావాహిక కార్యక్రమం

## దేశాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూలై 31 ప్రభాతవార్త:

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మనసులోని మాట మన్ కీ బాత్ దారావాహిక కార్యక్రమం 103వ భాగానికి చేరుకుంది. వరంగల్ తూర్పులోని పలు డివిజన్లల్లో బిజెపి కాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు డివిజన్ బూతు నాయకులతో కలిసి తిలకించాడు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి నెల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనసులో మాటను దేశ ప్రజలందరితో పంచుకునే ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ తప్పకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ప్రకృతి వైపరీతానయల కారణంగా గతి కొన్ని రోజుల నుండి ఎదురవుతున్న సంఘటనలు చాలా బాధాకరమైన విషయం. ప్రజలందరూ సముష్టిగా పరస్పరం సహకరించుకోని ఇలాంటి విపత్తులను ఎదుర్కోవాలి. ఈ సీజన్లో గో గ్రీన్ నినాదంతో భూగర్భ జిల్లాలో మెరుగు పడటం కొరకు నీటి సందక్షణ, జల సంరక్షణ, ఇంకుడు గుంతలు, చెట్ల పెంపకంపై దృష్టి సారించాలి. శ్రావణమాసంలో సంస్కృతి సంప్రదాయాలకు భారత్ పుట్టినిల్లని శివుడిని ఆరాధించే భక్తులు ఈ మాసంలో 12 జ్యోతిర్లింగాలను దర్శించు కుంటారని కాశీ అయోధ్య మధుర ఉజ్జయిన వంటి పుణ్యక్షేత్రాలలో భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరుతున్నారని వీటితో నిరుపేదలు కూడా ఉపాధి పోందుతూ జీవనం గడుపుతున్నారని చెప్పుకోచ్చారు. మత్తు పదార్థాలకు బానిసవుతున్న యువత క్రీడ నైపుణ్యంతో ముందుకు రావాలని పెయింటింగ్స్ ఫుట్బాల్ తదితర ఆటపాటలపై మక్కువ చూపాలని, సోషల్ మీడియా ప్రాచుర్యం పొందుతున్న ఈ రోజుల్లో యువత సోషల్ మీడియాను వినియోగించి విజ్ఞానిక అంశాల వైపు మల్లాలని తెలియజేశారని అన్నారు. ముస్లిం మహిళలు భారీ సంఖ్యలో హజ్ యాత్రకు వెళ్లే విషయము సంతోషకరమైన విషయమని తెలియజేశారు. అమృత మహోత్సవంలో భాగంగా అమంవీల జ్ఞాపకార్థం మేరీ మట్టి మేరీ దేశ్ నినాదంతో ఆగష్టు 15నాటికి దేశ ప్రజలందరూ వారు నివసించే ప్రదేశాల నుండి రెండు చేతులతో మట్టిని తీసుకోని సెల్ఫీ ఫోటోలతో ఢిల్లోకి చేరవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, డివిజన్ అధ్యక్షులు ఒంటెల ప్రసాద్, మాచర్ల చిన్నారావు, చంద్రమోహన్ నాయకులు బైరి మురళీకృష్ణ, ధర్మపురి రామారావు, దీన్ దయాల్, ఓం ప్రకాష్ కొలారియా, అలీ అజయ్, గుర్రపు సత్యనారాయణ, కండకట్ల శ్రీనివాస్, మైదం వీరస్వామి, గంద్రాతి శీను, ఇనుముల రాజు ఆకుతోట కిరణ్ డివిజన్, బూత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# సహాయం చేయరూ చేయనివ్వరా

## వరద భాధితులకు వాక్ ఫౌండేషన్ చేయూత

## డా.వన్నాల వెంకట్ రమణ చేతుల మీదుగా వితరణ

వరంగల్ జూలై 31 ప్రభాతవార్త:

వరంగల్ మహానగరంలో గత వారం రోజులుగా కురిసిన వర్షాల కారణంగా నగరం జల దిగ్బంధం అయితే అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు భాధితులకు సహాయం చేయనియ్యక పోవడం నీచ రాజకీయమని వరంగల్ తూర్పు బిజెపి నాయకులు డా.వన్నాల వెంకట్ రమణ అన్నారు. సోమవారం తూర్పు నియోజకవర్గ పరిధి 13వ డివిజన్ దేశాయిపేట్ లోని ముంపుకి గురైన దాదాపు 70 కుటుంబాలకు వాక్ ఫౌండేషన్ ఆద్వర్యంలో నిత్యవసర వస్తువులు పంచినట్లు తెలిపారు. అధికార పార్టీ ప్రతిపక్షాల దగ్గర సహాయం తీసుకుంటే పట్టాలు ఇవ్వమని పింఛన్లు తీసి వేస్తామని బెదిరిస్తునట్లు తమ దృష్టికి భాధితులు తీసుకు వచ్చారని అన్నారు. నగరం మునగడానికి అధికార పార్టీనే కారణమని మానిగిన ప్రజలను కాపాడానికి మేమే రావాలని నియంతలా వ్యవహరించబం సరైన పద్దతి కాదని హెచ్చరించారు. వరదల్లో నగరం ఎలా మునిగొందో రానున్న ఎన్నికల్లో అధికార పార్టీని అలాగే ముంచడానికి నగర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రమణ్యం, రాష్ట్ర ఐటీ నెల్ కన్వీనర్ అపురూప రజనీష్ నేత, బి.జె.వై.ఎం అసెంబ్లీ కో కన్వీనర్ బజారు హనుమాన్ శర్మ ముఖ్య నాయకులు, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



# నిరుపేదలకు కొండంత అండ సీఎం కేసీఆర్

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**



*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31 (ప్రభాతవార్త) :* నిరుపేదలకు కొండంత అండ సీఎం కేసీఆర్ అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని రైతువేదికలో స్టేషన్‌ఘన్‌పూర్ మండలానికి చెందిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలకు మేనమామ లెక్క సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు లక్షా నూటపదహారు రూపాయలు అందచేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా మండలానికి చెందిన దాదాపు 68మంది లబ్ధిదారులకు రూ.68.07లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల కుమార్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్ పాల్గొన్నారు.

## రైస్‌మిల్లును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



దేవరుప్పుల మండలంలోని మన్‌పహాడ్ గ్రామంలోని రా రైస్ మిల్లును సోమవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఖరీఫ్ 2022-23కి సంబంధించిన దిగుమతి అయిన ధాన్యం వివరాలు పరిశీలించారు. సీఎంఆర్ బియ్యం రోజువారి టార్గెట్ ప్రకారం ప్రభుత్వంకు పంపించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. లేని యెడల తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డీసీఎస్‌వో యం.రోజారాణి, డియం సివిల్‌సప్లయ్ సంధ్యారాణి, శ్రీనివాస్, దేవా, డీటీ పౌరసరఫరాల శాఖ రవీందర్ తహసీల్దార్, మిల్లర్లు సత్యనారాయణ, కిరణ్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదని మండలసభలో సభ్యుల ఆగ్రహం

*పాలకుర్తి, జూలై 31 (ప్రభాతవార్త) :* మండలంలోని పలు గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదని మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. పాలకుర్తి, దర్దేపల్లి హర్యాతండా గ్రామాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ సక్రమంగా లేదని ఆయా గ్రామాల సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకవచ్చారు. అదేవిధంగా మండలంలోని బమ్మెర గ్రామంలో రోడ్డు మధ్యలో విద్యుత్‌స్తంభాలు ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని సభ్యులు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో అశోక్‌కుమార్, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి.మదార్, ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31 (ప్రభాతవార్త) :* జనగామ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు డివిజన్‌కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్డీవో పూల్‌సింగ్ చౌహాన్ సెక్టోరియల్ అధికారులకు సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రాల నిర్వహణ, ఎన్నికల పోలింగ్ విధివిధానాలు, పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాటుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, ట్రైనర్ రాజేందరన, ఏసీపీ రఘుచందరన, ఆర్ఐ అర్జున్, రవీందరన, సీఐలు రాఘవేందర్, ఎదవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ నాగరాజు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.



## అధిక వర్షపాతం వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

*పాలకుర్తి, జూలై 31 (ప్రభాతవార్త) :*



అధికవర్షపాతం వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ అధిక వర్షాపాతాల వల్ల రైతుల పంటపొలాలు అనేక ఎకరాలలో నష్టపోవడం జరిగిందని, అదేవిధగా పత్తిపంట దెబ్బతిన్నదని, వాటిని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఉచితంగా ఎరువులు అందించాలని అన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నాయకులు శ్రీమాన్, కోటేశ్వర్, కుమార్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సీఎం సహాయ నిధి

*కొడకండ్ల, జూలై 31 (ప్రభాతవార్త) :*



నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ వారి ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో మాట్లాడుతూ ఆపదలో ఉన్న అభాగ్యులకు అండగా తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, ప్రజల సంక్షేమం తెలంగాణ సర్కారు నినాదం అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రామవరానికి చెందిన లబ్ధిదారుడు జి.మల్లయ్యకు రూ.35వేల విలువైన చెక్కును అందచేశారు. సర్పంచ్ మందుల శిరీష్-మల్లేష్, ఎంపీటీసీ చెంచు మణెమ్మ-రాజిరెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షుడు యాకూబ్, తండా ఆంజనేయులు, గ్రామ యూత్ అధ్యక్షుడు ఎ.రణధీర్, సోమయ్య, కొమురయ్య, రమేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణకు పశువులకు టీకాలు

*బచ్చన్నపేట, జూలై 31 (ప్రభాతవార్త) :*



నట్టల నివారణకు పశువులకు టీకాలు ఇప్పించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రామారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పడమటికేశ్వాపూర్ 143 బచ్చన్న పేటలో 246పశువులకు టీకా, నులిపురుగుల నివారణకు మందులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా పశువులు అనారోగ్యం పాలు కాకఉండా చూసుకోవాలన్నారు. ఎంపీపీ భావండ్ల నాగ జ్యోతి, సర్పంచ్ వద్దేపల్లి మల్లారెడ్డి, పడమటికేశ్వాపూర్ సర్పంచ్ గిద్దెల రమేష్, ఆస్మా పాషా బాలమణి, ఉపేందర్, మల్లేశ్, చందు పాల్గొన్నారు.

## జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం ప్రారంభం

*జనగామ టౌన్, జూలై 31 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాలో సోమవారం నుంచి గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమం ప్రారంభమైందని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ ఎస్.ఎల్. మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ ఎస్.ఎల్.మనోహర్ డాక్టర్ వై.నర్సయ్య వివిధ గ్రామాలను సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు టీకాలు, ఎల్ఎస్‌డి వ్యాధి రాకుండా టీకాలు, జిల్లాలోని అన్ని పశువులకు నట్టల నివారణ మందులు ఇవ్వడం నెలరోజుల వరకు జరుగుతుంది. దీనికొరకు జిల్లాలోని 12మండలాల్లోని అన్ని గ్రామాలను కవర్ చేయుటకు 34పశువైద్య టీమ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతీ గ్రామం సందర్శించి అర్హత గల అన్నింటికి టీకాలు వేస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతుమిత్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొనాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 31 (ప్రభాతవార్త) :*



డివిజన్‌కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వామివారి దేవస్థానంలో నేడు (మంగళవారం) పౌర్ణమి రోజున సామూహిక సత్యనారాయన స్వామి వ్రతం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు సోమవారం తెలిపారు. హిందూ ధర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లాకు ఒక కార్యక్రమంలో భాగంగా మనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. కావున ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. వ్రతంలో కూర్చునే దంపతులకు ఎలాంటి రుసుము లేదని, ఉచితంగా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. భక్తులకు తోచినంత పూజారికి దక్షిణ సమర్పించడం ఉంటుందని తెలిపారు. భక్తులు తమవెంట కొబ్బరికాయ, పూలు, హారతి తెచ్చుకోవాలని తెలిపారు.

## ఏసీపీని కలిసిన మాజీ సర్పంచ్

*చిల్పూర్, జూలై 31 (ప్రభాతవార్త) :* చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొయ్యడ రాందాస్ సోమవారం కాజీపేట ఏసీపీ నూతనంగా బాధ్యతలు చేపట్టిన డేవిడ్‌రాజ్‌ను ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ గౌడసంఘం అధ్యక్షులు తండా వెంకటేశ్వర్లు, పొగాకుల రవి తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో పనిచేస్తే మండలం అభివృద్ధి

**- ఎంపీపీ సుదర్శన్**

*జఫర్‌గడ్, జూలై 31 ప్రభాతవార్త :*



మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ రడపాక సుదర్శన్ అన్నారు. సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని శాఖలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించగా గత రెండు సంవత్సరాల నుంచి విద్యుత్ వైర్లు రఘునాథపల్లి గ్రామంలో ఇండ్లపై వెళ్లతున్నాయని వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీ అన్నారు. అదేవిధంగా తండా పరిధిలో గల అంగన్‌వాడీ ఆయాలు సరిగా పనిచేయడం గాని ఆ గ్రామసర్పంచ్ సభ దృష్టికి తీసుకవెళ్లారు. శాఖలపై అదేవిధంగా ఉపాధిహామీ పనులు చేసిన కూలీలకు బిల్లులు రావడంలేదని గ్రామ వివిధ గ్రామాల సర్పంచ్‌లు అన్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను అధికారులు వెంటనే చేపట్టాలని ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలను వైద్యాధికారులు అప్రమత్తం చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్‌షాక్‌కు గురై ఏమైనా ప్రమాదాలుజరిగితే 24గంటలలోపు విద్యుత్‌శాఖ అధికారులకు తెలియచేయాలని అదేవిధంగా రైతులు వ్యవసాయ అధికారులకు ఏఏ పంటలు వేసుకుంటున్నారు వాటిని నమోదు చేయించుకోవాలని కోరారు. తప్పుడు పంటలు నమోదు చేసుకోవడం పట్ల కొనుగోలు చేసేటప్పుడు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని రైతులు గ్రహించి నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

*రఘునాథపల్లి, జూలై 31 ప్రభాతవార్త :*



సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎడవల్లి శ్రీనివాస్‌రెడ్డిని జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు, మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గొరిగెరవి, మాజీ మండల అధ్యక్షులు పెండ్లి మల్లారెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్, సర్పంచ్‌లు బక్క యాదగిరి, శివరాత్రి కొమురయ్య, సురేందర్‌రెడ్డి, నాయకులు గవ్వాని నాగేశ్వర్, బొంగు అయిలయ్య, ప్రకాష్‌రెడ్డి, పెద్దగోని ఉప్పలయ్య, తాటికొండ వెంకటేశ్, యాదగిరి, పెద్దగోని రాజు, హుస్సేన్‌నాయక్, యాకూబ్, లోనె శ్రావణ్, కడియం, రాంబాబు యువసేన రఘునాథపల్లి మండల అధ్యక్షుడు వడ్లకొండ శివప్రసాద్, రాములు, కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*కొడకండ్ల, జూలై 31 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఊరూరా డబుల్ బెడ్‌రూం, నిరుపేదలకు అసైండ్ భూములు లాంటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పసునూరి మధుసూదన్ అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ మధుసూదన్ అధ్యక్షతన ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని, నిరుపేదలకు ప్రభుత్వ భూమి 75గజాల చొప్పున 179ప్లాట్లు ఇస్తున్నామని, గృహలక్ష్మీ పథకం కింద 50ఇండ్లు, స్థలాలు ఉండి ఇల్లుకోసం దరఖాస్తు చేసుకున్న వారికి 3లక్షల పథకంలో 50ఇండ్లు అతి త్వరలో అందచేస్తామని అన్నారు. మండలకేంద్రంలో 444మంది గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారని, కులాల వారిగా రిజర్వేషన్ ప్రకారం అందచేస్తామని, గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామంలో ఉంటున్న గ్రామస్తుల ఇండ్లకు నంబర్ అందచేస్తామని, గ్రామంలో ప్రతీ కుటుంబం ఇల్లు, నల్లబిల్లులు సక్రమంగా కట్టి గ్రామపంచాయతీకి సహకరించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే అన్నివిధులుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి దయాకరనరావును ఖచ్చితంగా గెలిపించాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మార్వో అంజయ్య, ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ అందె యాకయ్య, ఎంపీటీసీ కుందురు విజయలక్ష్మీ, ఆర్ఐ శ్రీనివాస్, కార్యదర్శి గంట శ్రీనివాస్, వార్డుసభ్యులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతోటి సంపూర్ణ ఆరోగ్యం

*రఘునాథపల్లి, జూలై 31 ప్రభాతవార్త :*



నట్టల నివారణతోనే పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటాయని మండల పశువైద్యాధికారి అశోక్‌రెడ్డి అన్నారు. మండలం లోని భాంజీపేటలో సోమవారం పశువైద్య శిబిరంను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా గాలికుంటు, ముద్దకర్మ వ్యాధి, నట్టల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేసి టీకాలు వేశారు. అనంతరం డాక్టర్ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాల సీజన్‌లో పశువులు అనారోగ్యం బారినపడకుండా ముందస్తుగా టీకాలు వేయించాలని రైతులు సూచించారు. మండల రైతుబంధు సమితి అధ్యక్షులు గొరిగెరవి, పాలకేంద్రం కార్యదర్శి చాట్ల శ్రీనిఆస్, మొగిలి, రాంచందర్, రైతులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం

*బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు వంచ వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు కూలిన ఇండ్లను పరిశీలించిన అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. వారం రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల మండలంలో ఉన్న 26గ్రామాలలో దాదాపుగా 70నుంచి 80వరకు ఇండ్లు పూర్తిగా కూలిపోయినవి, పాక్షికంగా 20 ఇండ్లవరకు ఉన్నాయని, వారు ఉండడానికి గూడు లేని పరిస్థితుల్లో ఉన్నారని, వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే రైతులు వేసిన పంట పొలాలలో వరదల వల్ల ఇసుక దిమ్మెల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, సంబంధిత అధికారులకు చెప్పి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా బీసీసెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, మండల బీసీ అధ్యక్షుడు దాచెపల్లి నర్సింగరావు, మండల కోశాధికారి దేవరకొండ రమేష్, దాచెపల్లిరాజయ్య, అల్వాల రమేష్, కొయ్యడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోషకవిలువలతో కూడిన స్నాక్స్ అందచేత

*బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :*



మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చిర్ర సాయిరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేంద ర్‌రెడ్డి సహకారంతో గత పది సంవత్సరాలుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతీరోజు ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని అందచేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ప్రభుత్వం రాగిజావ సరఫరా చేస్తున్నందున ప్రతీరోజు సాయంత్రం విద్యార్థులకు బెల్లంతో కూడిన పల్లిపట్టిలు, నువ్వుల ముద్దలు, బిస్కెట్స్‌ను రోజుకో రకమైన స్నాక్స్‌ను అందచేయడం జరుగుతుందని ట్రస్టు చైర్మన్ నరేందర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు శారీరకంగా ధృఢంగా ఉన్నప్పుడే మానసికంగా ధృఢంగా ఉంటారని అప్పుడు వారు విద్య నేర్చుకోవడానికి సంసిద్ధులు అవుతారని తాను పుట్టి పెరిగిన ఊరిలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కల్నల్ గ్రామంలోని పాఠశాలకే కాకుండా జిల్లాలో చాలాపాఠశాలలకు చేస్తున్నటువంటి సేవలను గ్రామస్తులు కొనియాడారు. పాఠశాల ఉపాధ్యాయులు గొట్టె కనకయ్య, రత్నం, రఘుమూర్తి, ప్రవీణ్, రజిత ఉన్నారు.

## మాదారం వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి

*రఘునాథపల్లి, జూలై 31 ప్రభాతవార్త :*



దాసన్నగూడెం-మాదారం గ్రామల మధ్య మాదారం గ్రామ సమీపంలో ఉన్న వాగుపై వెంటనే హైలెవల్ బ్రిడ్జిని నిర్మించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని మాదారం సర్పంచ్ గుడి రాంరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు గ్రామస్తుల పాలిట ప్రమాదకరంగా మారిందన్నారు. దీంతో వాగుపై గతంలో నిర్మించిన లో లెవల్ బ్రిడ్జిపై నుంచి ప్రవహించే వరద నీటిని దాటి గ్రామంలోకి వెళ్లేందుకు గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. వాగుపరిస్థితిని సందర్శించి పరిస్థితిని పరిశీలించిన వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మింఇ గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కొడకండ్ల, జూలై 31 ప్రభాతవార్త :*



మండలంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ యూనియన్ సభ్యులు అందరు కలిసి తోటి సభ్యుడు మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన యాట అనిల్ తండ్రి నర్సయ్య మృతి చెందగా యూనియన్ సభ్యులు అందరు ఆర్థికసాయంగా రూ.5500లను అందచేశారు. పాల్గొన్న వారు సింగం ధర్మేంద్ర కుమార్, అధ్యక్షులు, కార్యదర్శి నేతి కృష్ణ, ట్రెజరర్ పసునూరి ఏకాంబరం, నర్మెట ఉపేందరన, ఎస్.యాకన్న, రామగిరి అనిల్, ఎం.కమలాకర్, కడారి సోమయ్య, కె.శోభన్, సాయితేజ, ఆర్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మోరంచపల్లి వాసులకు అండగా జీఎంఆర్ఎం

**- గ్యాస్ సిలండర్, నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి రూరల్, జూలై 31, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామ వాసులకు జీఎంఆర్ఎం ట్రస్టు అండగా నిలిచింది. వరద ఉధృతికి అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రజలకు చేయూతనందించే కార్యక్రమానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ప్రతీ కుటుంబానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్‌తో పాటు నిత్యవసర సరుకులను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆయన సతీమణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు పంపిణీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని, కావాల్సిన అవసరాలు, సదుపాయాలు కల్పనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మండల లావణ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## దళిత బంధు పథకాన్ని అర్హులైన వారికి ఇవ్వాలి

**- డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య**

భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త

దళిత బంధు పథకాన్ని అర్హులైన వారికి ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దళిత బంధు పథకంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలన్నారు. ఆన్‌లైన్ నమోదు ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. పోడు వ్యవసాయం చేసుకుంటున్న దళితులకు పట్టాలు ఇవ్వాలని, పెండింగ్‌ల ఉన్న ఎస్సీ కార్పోరేషన్ లోన్‌లకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఔదార్యం

**-మోరంచపల్లి వాసులకు రూ. లక్ష సాయం**

భూపాలపల్లి, జూలై 31, ప్రభాతవార్త



పంచాయతీ కార్యదర్శులు పెద్ద మనస్సును చాటుకున్నారు. వరద ప్రవాహానికి గురైన మోరంచపల్లి వాసులను ఆదుకునేందుకు ఏకమయ్యారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వారందరు కలిసి రూ. లక్ష రూపాయలు పోగు చేసి సోమవారం కలెక్టర్ భవేష్‌మిశ్రాకు అందజేశారు. ఈ సందర్భంగా వారందరిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో విజయలక్ష్మీ, జిల్లా పంచాయితీ అధికారి ఆశాల, జిల్లా పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు బాలవేని రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఇందారపు రాములు, పెంచల లింగయ్య, కర్నాకంటి నరేష్, బీరెల్లి కరుణాకర్, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు ఐక్యం కావాలి

**- బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు**

భూపాలపల్లి రూరల్, జూలై 31 ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజలంతా ఐక్యం కావాలని బహుజన ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపెల్లి రాజు కోరారు. ఈమేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్యవేధిక బహుజన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు. దేశ జనాభాలో 90శాతం ఉన్న మనమంతా రాజ్యాధికారంలో ఎంత మందిమి ఉన్నామో ఆలోచించుకోవాలని ఓరారు. రాబోయే రోజుల్లో పీడిత కులాలుగా ఉన్న మనమంతా పిడికిలి బిగించి మన బలం ఎందో చూపిద్దామని పిలిపించారు. అలాగే, సోమవారం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను కలిసి ప్రత్యేకంగా ఐక్యవేధిక జెండాను ఆవిష్కరింపజేశారు. నాయకులు బొమ్మగాని అనిల్‌గౌడ్, కొండ రవిందర్, అయిట్ల పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## మానవత దృక్పథం చాటుకున్న యువ నాయకుడు

రేగొండ, జూలై 31 ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన భూపాలపల్లి మండలంలోని మోరంచపల్లి గ్రామాన్ని సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాంబారి సాయికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో వరదలతో నిరాశ్రయులు అయిన వారిని చూసి చలించిపోయారు. తన వంతు సహాయంగా రూ. 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సహాయం అందించిన సాయికుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో బైకని సదానందం, లక్ష్మణ్, చింతం కిరణ్, రాజు, రవిందర్‌లు పాల్గొన్నారు.

## ప్రతీ కుటుంబానికి పరిహారం అందించాలి

**-టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు**

మొగుళ్లపల్లి, జూలై 31, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సాయం చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పోతుగల్, ఇప్పలపల్లి, పెద్దకోమటిపల్లి, గణేష్‌పల్లి గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడారు.వరద ముంపు బాధితులకు తక్షణమే రూ.50వేలు, ఇళ్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణం చేపట్టాలన్నారు. దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపాధికన చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతుకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలినేని లింగారావు, పడిదల ప్రకాష్‌రావు, నీలరాజు, నడిగోటి రాము, నరటి మహేందర్, బొల్లెపల్లి చంద్రయ్య, దూడపాక సమ్మయ్య, దుంద్ర సదయ్య, పైడాకుల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

కోల్‌బెల్ట్, జూలై31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గనిలో అసిస్టెంట్ సూపరిండెంట్‌గా పనిచేసిన జి ప్రసాదరావు సోమవారం ఉద్యోగ విరమణ చేయగా సెక్రటేరియల్ స్టాఫ్, సింగరేణి క్లరికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన ప్రసాదరావు సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కే రాజ్‌కుమార్, జనరల్ సెక్రటరి బోగ రమేష్, అధ్యక్షులు చిప్పకుర్తి రమేష్, కోశాధికారి ఆకుల శ్రీనివాస్, సిక్కా భూపాలపల్లి అధ్యక్ష, కార్యదర్శులు గంగినేని సతీష్, సొప్పరి రాంచందర్, కేంద్ర కార్యదర్శి దాసారపు సంజీవరావు, మల్లేపల్లి రవి, గాలి రాజు, నడిపెల్లి ప్రకాష్, ఇందారం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి వినతి పత్రం

కోల్‌బెల్ట్, జూలై31, ప్రభాతవార్త



సీపీఎస్ విధానంను రద్దు పరచి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పిఆర్‌టియు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య, రావుల కార్ వెంకటేష్, వాంకుడోత్ జ్యోతి, తాడిచర్ల రవి, దావు రమేష్, పోరిక రామన్న నాయక్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ఉద్యోగికి సన్మానం

కోల్‌బెల్ట్, జూలై31, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 3లో సోమవారం ఉద్యోగ విరమణ చేసిన ఎలక్ట్రీకల్ ఫోర్‌మెన్ గాజుల సుధాకర్‌ను టీబీజీకేఎస్ పిట్ సెక్రటరి రాంచంద్రం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత, కేంద్ర కమిటి నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, నాయకులు జగత్‌రావు, శంకర్, రవీందర్, శ్రీనివాస్, పాష, రాజ్‌నాయక్, జితేందర్, సంపత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, , ప్రభాతవార్త

గత కొన్నిరోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య డిమాండ్ చేశారు. సోమవారం పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం మొండివైఖరిని వీడి గ్రామపంచాయితీ సిబ్బందికి కనీస వేతనంగా వెంటనే అమలు చేయాలన్నారు.



పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామి ఇచ్చారు. అంతేకాకుండా ఈ ప్రభుత్వాన్ని మెడలు వంచైనా పంచాయతీ కార్మికులకు న్యాయబద్ధమైన హక్కులను సాధిస్తామని అన్నారు. ఇటీవల కురిసిన వర్షానికి గ్రామాలల్లో ఎక్కడి నీరు అక్కడే ఉండడం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుతున్నాయని వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇలాగే ఇంకా కొద్దిరోజులు గడిస్తే గ్రామాలల్లో చెత్తచెదారం పెరుకపోయి దుర్వాసన వచ్చి ప్రజలు రోగాలబారిన పడుతారని అన్నారు. పంచాయతీ కార్మికులు మా మద్దతు కోరితే వెంటనే కాంగ్రెస్ పార్టీ వారికి అండగా నిలుబడుతుందని అన్నారు. ఇంకా కొన్నినెలలు గడిస్తే మన ప్రభుత్వం వచ్చిన వెంటనే న్యాయబద్ధమైన హక్కులను తప్పకుండా చెస్తామని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## లింగన్న ఆశయాలు కొనసాగిద్దాం



మహబూబాబాద్, జూలై31, ప్రభాతవార్త

పూనెం లింగన్న ఆశయాలను కొనసాగిద్దామని ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న అన్నారు. సోమవారం స్థానిక బట్టు అంజయ్య భవన్‌లో సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె బాబు అధ్యక్షతన జరిగిన పూనెం లింగన్న 4వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ.. చిన్నతనం నుండే విప్లవోద్యమాలకు ఆకర్షితుడై ప్రతిఘటన ఉద్యమ దళాలలో చేరి సిపిఐ(ఎం.ఎల్)రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎదిగాడన్నారు. ప్రధానంగా ఆదివాసి ప్రజల హక్కుల కోసం నిరందరం ఉద్యమించాడన్నారు. పోడుభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, అడవిలో జీవిస్తున్న ఆదివాసిలకు రాజ్యాంగంలోని హక్కులను వర్తింపజేయాలని పోరాడన్నారు. 2019జూలై31న గుండాల మండలం రోళ్లగడ్డ వద్ద ప్రభుత్వం భూటకపు ఎన్‌కౌంటర్ చేసిందని ఆయన ఆరోపించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలన్నారు. ఈ సభలో డివిజన్ కార్యదర్శి హలావత్ లింగ్య, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి అనసూర్య, లక్ష్మయ్య, దేవేందర్, జబ్బార్, సామ పావన్న తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు అండగా ఉంటాం



కురవి, జూలై31, ప్రభాతవార్త

గుడిసెవాసులు వేసుకున్న గుడిసెల్లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చే వరకు వారికి అండగా ఉంటామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల ఇవ్వకపోవడం వలన ఎర్రజెండా ఆధ్వర్యంలో భూపోరాటాలు కొనసాగుతున్నాయని పేదలకు సీపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఓట్ల కోసమో, పదవుల కోసమో కాకుండా పేదప్రజల సంక్షేమం కోసం అనునిత్యం సమరశీల ఉద్యమాలు చేపట్టేది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో కరణం రాజన్న, పాగుల శ్రీనివాస్‌గౌడ్, కన్నె వెంకన్న, అప్పల వెంకన్న, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## మానిక్‌రావ్‌ఠాక్రేను కలిసిన వెంకట్‌నాయక్



మహబూబాబాద్, జూలై31, ప్రభాతవార్త

ఇటీవల ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా గుగులోతు వెంకట్‌నాయక్‌ను నియమించిన సందర్భంగా సోమవారం గాంధీభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మానిక్‌రావ్‌ఠాక్రేను, తెలంగాణ ఆదివాసి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్‌లను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి అప్పగించినందున వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. మహబూబాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ నాయకులను ఎండగడుతూ వారి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తద్వారా ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలను ఏకతాటిపైకి తెచ్చి పార్టీ బలోపేతం కొరకు పనిచేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నిరంతరం పాటుపడుతానని అన్నారు.

## ఎరుకల సంఘం మండల అధ్యక్షురాలిగా తిరుపతమ్మ



కురవి, జూలై31, ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం కురవి మండల మహిళ కమిటీ అధ్యక్షురాలిగా పేరం తిరుపతమ్మను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షురాలు శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు స్ఫూర్తితో సంఘం బలోపేతానికి కృషిచేయాలన్నారు. నూతన మండల కమిటీ అధ్యక్షురాలు తిరుపతమ్మ మాట్లాడుతూ..ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పున్నమ్మ, అంజమ్మ, లచ్చమ్మ, వీరస్వామి, మహేష్, రామకృష్ణ, వెంకన్న, పేరం భద్రయ్య, ఉప్పలయ్య, నర్సయ్య, రామచంద్ర, వీరన్న, శ్రీను, బద్రి, మురళి, శ్రీరాములు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి 50వేలు అందించిన నెహ్రూనాయక్



కురవి, జూలై31, ప్రభాతవార్త

మండలంలోని బంగ్యతండా, తావుర్యతండాలో రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ మండల బాధ్యులు వద్దుల మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఆదివాసి వైస్‌చైర్మన్, డోర్నకల్‌నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూనాయక్ రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో దేవాలయాలు నిర్మించుకోవాలని అందుకు నావంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈసారి తప్పకుండా పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసమే నేను రాజకీయంలోకి వచ్చానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతదూరం అయినా వెళ్తానని అన్నారు. గ్రామనాయకులు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి సహకారం చేసిన నెహ్రూనాయక్ వెంటే మా ప్రయాణం అని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపాల్‌సింగ్, గుగులోతు బాలునాయక్, ఎడ్ల వెంకన్న, దేవ్‌సింగ్, జలేసింగ్, రాందాస్, వెంకన్న, వీరన్న, మహేందర్, నితిన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతను సాధించాలి



మరిపెడ, జూలై31, ప్రభాతవార్త

మహిళలు పొదుపు గుణాన్ని కలిగిఉండి ప్రభుత్వం అందించే సాయంతో ఆర్థికంగా ఎదిగి పురుషులతో సమానంగా మహిళా సాధికారతను సాధించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ వార్షికోత్సవ మహాసభలో ముఖ్య అతిధిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళల కొరకు సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, డ్వాక్రా గ్రూప్ మహిళలకు అందించే పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకు నుండి లోన్ తీసుకొని సద్వినియోగం చేసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. అప్పుడే ప్రోత్సాహకంగా ప్రభుత్వం నుండి అధికమొత్తంలో రుణాలు మంజూరు అవుతాయన్నారు. ఈ మహాసభలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, ఏపిఎం రాములు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పెట్రోల్‌ను అరికట్టాలి

మరిపెడ, జూలై31, ప్రభాతవార్త

కల్తీపెట్రోల్ అమ్మకాలను అరికట్టాలని బిఎస్పి డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని శ్రీరామ పెట్రోల్‌బంక్‌లో వాహనదారులకు కల్తీ పెట్రోల్ పోయడంతో వాహనదారులు, బిఎస్పి నాయకులు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఆర్.ఐ భూక్య నందాకు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం విచారణ జరిపి పెట్రోల్‌బంక్‌ను సీల్‌చేశారు. క్వాలిటీ కంట్రోల్ అధికారులు సమగ్ర విచారణ జరిపే వరకు పెట్రోల్‌బంక్‌ను తెరవద్దన్నారు. గతంలో ఎన్నోసార్లు కల్తీ పెట్రోల్ నిర్వాకంపై స్థానిక అధికారులకు అనేకసార్లు పిర్యాదు చేసిన స్పందన కరువైందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే కల్తీ పెట్రోల్ అమ్మకాలను వ్యాపారులు జోరుగా కొనసాగిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీను, భద్రయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకై దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్, జూలై31, ప్రభాతవార్త

ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులకై ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు సోమవారం పెర్కొన్నాడు. ఈ జిల్లాలోని జిల్లాపరిషత్, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, పి.జి.టి, ఉపాధ్యాయుల లకు గురుపుజోత్సవం సందర్భంగా ఉత్తమ రాష్ట్రస్థాయి అవార్డులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 4లోపు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తొర్రూరు,జులై 31,ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పనిచేస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్ లు అన్నారు.సోమవారం స్థానిక బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురికి ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సాకారంతో వెలికట్ట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కురవి ఎల్లయ్య ప్రమాదవశాత్తు మరణించగా అతని భార్య కురవి లక్ష్మికి పార్టీ తరుపున వచ్చిన 2 లక్షల రూపాయిల ఇన్సురెన్స్ చెక్కును అందించడం జరిగిందని తెలిపారు.వివిధ ఆరోగ్య సమస్యలతో దవాఖానలో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన రూ. 3లక్షల 46వేల చెక్కులు ఏడుగురికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.నియోజక వర్గంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిరుపేదలకు ఏకష్టం వచ్చినా అండగా ఉండే దయాగుణం కలిగిన వారన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, రాష్ట్ర ఈజీఎస్ సభ్యులు లింగాల వెంకటనారాయణ గౌడ్ వైస్ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మేరుగు ప్రకాశ్,బాలకృష్ణ,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## రజకులకు కమ్యూనిటి భవనం కేటాయించాలి

తొర్రూరు,జులై 31,ప్రభాతవార్త



వీరానారి చాకలి ఐయిలమ్మ పేరుతో రజకులకు కమ్యూనిటి భవనం నిర్మించి ఇవ్వాలని రజక వృత్తి దారక సంఘం జిల్లా కార్యదర్శి పునం సారయ్య,గౌరవ అధ్యక్షులు నల్గూరి రామలింగం లు ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం తొర్రూరు మండల కమిటి ఆధ్వర్యంలో తహసిల్దార్ నాగేంద్రప్రసాద్‌కు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలోని 117 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమలో స్థలాన్ని కేటాయించి తెలంగాణ రైతాంగ సాయిదపోరాట వీరనారి చాకలి ఐయిలమ్మ పేరుపై భవనం నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సామాజిక వర్గాలో రజకులే వెనుకబడి ఉన్నారని ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్,మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల సోమయ్య,శేఖర్,జిల్లా నాయకులు సందీప్,మధు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలి

నెల్లికుదురు,జులై 31, ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మదు డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని చాల ప్రభుత్వ పాఠశాలల్లోని భవనాలు శిథిలావస్థకు చేరాయన్నారు.పలు పాఠశాలల్లో మూత్రశాలలు లేవన్నారు.మన ఊరు..మన బడి కార్యక్రమంలో అన్ని పాఠశాలల్లో మూత్రశాలలు నిర్మించాలన్నారు. పెరుగుతున్న నిత్యవసరాల దృష్ట్య ప్రభుత్వం మెస్,కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో అమీర్,వెంకటేష్,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు వితరణ

కోల్‌బెల్ట్, జూలై31, ప్రభాతవార్త

వరద ముంపు మోరంచపల్లి బాధితులకు సోమవారం సింగరేణి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి డిస్టిక్, భూపాలపల్లి రోవర్స్ ఆద్వర్యంలో నాలుగు క్వింటాల్ల బియ్యంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌లు రాజు, శ్యాంప్రసాద్, క్రాంతికుమార్, డి సంజీవరావు, వాసినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి మంత్రి ఇలాకాలో మంచినీటి దందా

తొర్రూరు రూరల్, జూలై31, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లోని గల్లీ గల్లీలో నీళ్ల దందా సాగుతుందని ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ఆరోపించాడు. సోమవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మంచినీళ్ల మంత్రి ఇలాకలో కుప్పలు తెప్పలుగా వాటర్‌ప్లాంట్‌లు పెరుగుతున్నాయన్నారు. సమావేశాలల్లో వేలకోట్లు ఖర్చుచేసి ఇంటింటికి నీళ్లాన్నారని ఇప్పుడు ఆ నీళ్ల కోసం ఖర్చుపెట్టిన కోట్లు ఎవరి గడపలు దాటయో ఎవరి ఇండ్లు చేరాయో ప్రజలకు సమాదానం చెప్పాల్సిన బాధ్యత మంత్రిపై ఉందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని డబ్బులు వెచ్చించి సామాన్య ప్రజలు నీటిని కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకునే పరిస్థితి బంగారు తెలంగాణలో వచ్చిందని తీవ్రంగా మండిపడ్డాడు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారులకు సన్మానం

కోల్‌బెల్ట్, జూలై31, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలో పనిచేసిన ముగ్గురు అధికారులు సోమవారం ఉద్యోగ విరమణ చేయగా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఏజీఎం ఎన్ రామలింగం, డీజీఎం సివిల్ సత్యనారాయణ, జేఈ సివిల్ అశోక్‌లను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానం చేసి వారు సింగరేణిలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, అధికారులు జోతి, కవీంద్ర, రవికుమార్, అజ్మీర తుకారాం, రామక్రిష్ణారెడ్డి, రజని, మహ్మద్ షరీఫ్ పాల్గొన్నారు.

## ఆలీంపూర్ రెడ్డి సంఘం అధ్యక్షులుగా నరెడ్ల బాల్‌రెడ్డి

బచ్చన్నపేట, జూలై 31 ప్రభాతవార్త :



మండలంలోని ఆలీంపూర్ గ్రామ రెడ్డిసంఘం అధ్యక్షులుగా గ్రామసర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలోని రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా బాల్‌రెడ్డిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా పోరెడ్డి గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తొగిటె బాల్‌రెడ్డి, కోశాధికారిగా గంట తిరుమల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా దండ్యాల పెద్ద జనార్దన్‌రెడ్డి, కమిటీ సభ్యులుగా చిర్ర తిరుపతిరెడ్డి, పోరెడ్డి సత్తిరెడ్డి, పాతూరి యాదిరెడ్డి, వంగపల్లి గోపాల్‌రెడ్డి, పెద్దపాటి గాల్‌రెడ్డి, బీంరెడ్డి జనార్దన్‌రెడ్డి, అక్కనపల్లి జయపాల్‌రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రెడ్డిసంఘం బలోపేతంకు తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తనను ఎన్నుకున్న సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్‌కు తెలిపినా ప్రయోజనం లేదని వినతి

ఇనుగుర్తి,జులై 31, ప్రభాతవార్త



మండలంలోని కోమటిపల్లి పాత తండాకు చెందిన ఇస్లావత్ ప్రేమ్ సోమవారం కలెక్టర్ కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో గ్రామసమస్యలపై జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .గ్రామంలో ఎన్అర్‌జిఎస్ నిధులతో రోడ్డువేశారని,ఈ రోడ్డుకు సైడు కాలువ నిర్మాణం చేయకపోవడంతో ఎవ్వరిఇండ్ల వద్ద వారు ఎత్తుగా మట్టిపోసుకోవడంతో రోడ్డు అంతా బురుదమయం అవుతుందని సర్పంచ్‌కు తెలిపినా ప్రయోజనం లేదని కలెక్టర్ స్పందించిన సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

## కార్యకర్తల కష్టాల్లో అండగా ఉంటా

నర్సింహులపేట, జులై 31, ప్రభాతవార్త



ఆపదలో ఉన్న కాంగ్రేస్‌పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆదివాసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు మాలోతు నెహ్రునాయక్ అన్నారు.సోమవారం మండలంలోని బంజర గ్రామపంచాయతీ పరిధిలోని లాలితండాల్లో ఇటీవల తల్లితండ్రులను కోల్పోయి అనాదాలుగా మారిన ఇద్దరు చిన్నారుల ఇంటికి వెళ్ళి వారి యోగక్షేమాలు తెలుసుకుని ఈ పిల్లలకు అండగా ఉంటామని,ఆర్దిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్మెన్ మెర్గు సత్యనారాయణ,జిల్లా ఆదివాసి నాయకులు లాలు నాయక్,మండల కాంగ్రేస్ అధ్యక్షురాలు గుగులోతు లలిత,నాయకులు దేవ్‌సింగ్,రవికుమార్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నర్సింహులపేట, జులై 31, ప్రభాతవార్త

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవడంతో సీజనల్ వ్యాదులను దరిచేరకుండా చేసుకోవచ్చునని జిల్లా డిప్యుటి డిఎంఅండ్‌ఎచ్ఓ మురళిధర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆయన అస్పత్రి సిబ్బందితో కలిసి ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరంలో బాగంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరిసరాలల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,శ్రీనివాస్, అశాలు తదితరులు పాల్గొన్నారు.



# దొరవారి తిమ్మాపురం గ్రామానికి ఎమ్మెల్యే

**నిత్యావసర సరుకులకు రూ.50వేలు అందజేత**
**వాగుపై వంతెన, రోడ్డు మంజూరుకు హామీ**



గూడూరు, జూలై 31, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల అటవీప్రాంతంలో ఉన్న దొరవారితిమ్మాపురం గిరిజన గ్రామాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం సందర్శించారు. మట్టెవాడ గ్రామపంచాయతి శివారులో ఉన్న ఈ గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డు సౌకర్యం కూడా లేదు. గ్రామానికి వెళ్లేందుకు కొంతదూరం కాలినడకన, ఆ తర్వాత వాగు దాటేందుకు ట్రాక్టర్‌పైన ఎమ్మెల్యే వెళ్లారు. గ్రామస్తులతో మాట్లాడి అక్కడి స్థితిగతుల గురించి తెలుసుకున్నారు. తాము పడుతున్న ఇబ్బందుల గురించి, సమస్యల గురించి గ్రామ వాసులు ఎమ్మెల్యే ముందు ఏకరవు పెట్టారు. ప్రధానంగా కార్లాయి నుండి తిమ్మాపురం వచ్చే మార్గంలో ఉన్న వాగు వల్ల వర్షాకాలంలో నానా కష్టాలు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం కూడా సరిగా లేక వర్షాకాలం మొత్తం బయటకు వెళ్లలేని పరిస్థితి ఉంటుందని ఎమ్మెల్యేకు తెలిపారు. గ్రామస్తుల సమస్యలన్నీ విన్న ఎమ్మెల్యే వారితోనే కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. వర్షం కారణంగా దిగ్బంధంలో ఉండిపోయిన గ్రామస్తులు నిత్యావసర సరుకులు కొనుక్కునేందుకు తక్షణ సాయంగా వారికి రూ.50వేలు అందజేసారు. ఇక్కడి దైన పరిస్థితి గురించి సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్లి వాగుపై వంతెన నిర్మాణానికి, పక్కా రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సిడిపి ద్వారా వెంటనే గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో ఉన్న 25 కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిపి బానోతు సుజాత, తహసిల్దార్ అశోక్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, సర్పంచ్ సంధ్యతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ..**

మండలంలోని వెంగంపేట, భూపతిపేట, సీతానాగారం గ్రామాలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పిడుగు కృష్ణమూర్తి, ఏడెల్లి భద్రయ్య, తోట కొమురమ్మల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.5వేల నగదు, 25 కేజీల బియ్యం చొప్పున అందజేసారు. ఇదిలా ఉండగా వెంగంపేట గ్రామస్తుల వినతి మేరకు గ్రామ శివారులో కల్వర్టు నిర్మాణానికి రూ.5 లక్షలు సిడిపి నుండి మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వరద భాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



గూడూరు, జూలై 31, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సంభవించిన వరదల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా తగిన భృతి కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గూడూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదల వల్ల ఇళ్లు కూలిపోవడంతో పాటు ఎన్నో రకాలుగా నష్టపోయిన వారికి కూడా రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తూ వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. గ్రామాల్లో ధ్వంసమైన రోడ్లు, కల్వర్టులు, చెక్‌డ్యాంల పునరుద్ధరణకు నిధులు కేటాయించి పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేసారు. పుల రకాల బంధుల పేరుతో ఎన్నికల్లో లబ్ధిపొందే ప్రయత్నాల్లో ఉన్న బిఆర్ఎస్ పాలకులు ముందు వరద భాధితులను ఆదుకునే అంశంపై దృష్టి సారించాలన్నారు. ములుగు నియోజకవర్గంలో చోటు చేసుకున్న వరద నష్టంపై స్పందించిన ఎమ్మెల్యే సీతక్క భాధితులను ఆదుకోవాలని కన్నీటితో వేడుకున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. భారీ వర్షాల కారణంగా గూడూరుతో పాటు పరిసర మండలాల్లో రోడ్లు ధ్వంసమయ్యాయన్నారు. గూడూరు సమీపంలోని పాకాల వాగుపై ఎప్పుడో నిర్మించిన లోలెవల్ వంతెన కారణంగా వాగు ఉధృతంగా ప్రవహించినప్పుడు వంతెనపై నుండి పొంగుతుండడంతో ప్రజలు ప్రతిసారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని వెంటనే హైలెవల్ వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మంత్రి వర్షాలు తగ్గిన తర్వాత ఇప్పుడు గ్రామాలు సందర్శిస్తూ మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. మండలంలోని దొరవారి తిమ్మాపురం గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో బీరం శ్రీపాల్‌రెడ్డి, చంటి స్వామి, బుడిగె సతీష్, రసూల్, శివరాత్రి సంపత్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ



కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త

మండలంలోని తాళ్లపూసపల్లి జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న గ్రంథాలయానికి అదే గ్రామానికి చెందిన గొర్రె వెంకన్న విద్యార్థులకు ఉపయోగపడే రూ.3 వేల విలువ గల వివిధ రకాల పుస్తకాలను బహుకరించారు. విజ్ఞానాభివృద్ధికి సహకరించే పుస్తకాలను గ్రంథాలయానికి బహుకరించడం హర్షణీయమని, ఇంకా ఎవరైనా దాతలు పుస్తకాలను బహుకరించి విద్యార్థులకు సహకరించాలని పాఠశాల హెచ్‌ఎం కాలేరు యాదగిరి కోరారు. పుస్తకాల దాత వెంకన్న మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంకోటియా, గోపికృష్ణ, కుమారస్వామి, మల్లారెడ్డి, రమేష్, పాహిం పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

రాయపర్తి, జులై 31, ప్రభాతవార్త



మండలంలోని కొండూరు గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆంర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మంజూరు అయిన యాదవ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి సోమవారం ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేంద్రరావు, కర్ర సరిత రవీందర్‌రెడ్డిలు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపసర్పంచ్ కొమ్ము రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేశబోయిన ఉపేందర్, కార్యదర్శి నేరేళ్ల మహేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి, సీనియర్ నాయకులు కరిముల్ల సోమేశ్వర్ రావు, పులి సోమయ్య, వేల్పుల బిక్షపతి, కొమ్ము కుమార్, ఆలకుంట్ల వెంకన్న, శ్రీను, గుంటుక నగేష్, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## అంబులెన్స్ నిర్వహణకు ఆర్థికసాయం




గంగారం, జూలై 31, ప్రభాతవార్త

మండలంలోని కోమట్లగూడెం కోదండ రామ సేవా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబులెన్స్ సర్వీస్ నిర్వహణకు సింజంట ఇండియా ప్రైవేట్ కంపెనీ పక్షాన రూ.30 వేల ఆర్థికసాయమందించారు. రోటరీక్లబ్ వారి సహకారంతో కోదండరామ సేవా కమిటికి అందజేసిన అంబులెన్స్ ద్వారా రెండు మాసాలుగా మండల ప్రజలకు సేవలందిస్తున్నారు. కాగా అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి విరాళాలు అందజేస్తున్న క్రమంలో సింజంట కంపెనీ ప్రతినిధులు రంజిత్, కుమార్‌లు వైద్య కమిటి వర్కింగ్ ప్రసిడెంట్‌కు సోమవారం సదరు మొత్తాన్ని అందజేసారు. ఇందుకు కృతజ్ఞతగా కమిటీ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొగ్గల సుగుణలక్ష్మయ్య, చింతగూడెం, జంగాలపల్లి సర్పంచ్‌లు ఇర్ప సూరయ్య, ఇస్లావత్ బాలకృష్ణ పాల్గొన్నారు.

**పుట్టినరోజు సందర్భంగా..**

కోదండరామ సేవా కమిటి డైరెక్టర్ పల్లె రమేష్ కుమారుడు శ్రీయాన్ పుట్టినరోజు సందర్భంగా కోదండరామ సేవా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబులెన్స్ నిర్వహణ కొరకు రూ.5116లు ఆర్థికసాయమందించారు. సేవా కమిటి చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్‌కు ఈ మొత్తాన్ని అందజేసారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సుగుణ, బాలకృష్ణ, ఇర్ప సూరయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, కమిటి సభ్యులు తాళ్ల అశోక్, సైప రామచంద్ర, దుర్గం వెంకటేశ్వర్లు, మేడ సమ్మయ్య, సాంబయ్య, చిరంజీవి, వినయ్ పాల్గొన్నారు.

## మల్లేష్ ఆశయ సాధనకు కృషి చేయాలి

కేసముద్రం, జూలై 31, ప్రభాతవార్త

అనారోగ్యంతో భాధపడుతూ మృతి చెందిన సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల సీనియర్ నాయకుడు జంపాల మల్లేష్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రన్న అన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లేష్ మృతదేహాన్ని అతని స్వగ్రామమైన కలవలకు తరలించగా అక్కడికి చేరుకున్న చంద్రన్న మల్లేష్ పార్థీవ దేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పయేళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న మల్లేష్ మండలంలో విప్లవోద్యమ బలోపేతానికి కృషి చేసారన్నారు. పోడు భూముల పోరాటంలో కీలంగా వ్యవహరించాడన్నారు. ఇలాంటి నాయకుల మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న, గొని అయిలయ్య, శ్రీధర్, సిపిఎం మండల నాయకుడు శ్రీశైలం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి వెంకన్న, ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవిలతో పాటు గ్రామానికి చెందిన వివిధ పార్టీలు, సంఘాల నాయకులు మల్లేష్‌కు నివాళులర్పించారు.



# పూర్తి స్వచ్ఛతా గ్రామాలే స్వచ్ఛ సర్వేక్షన్ ప్రథమ లక్ష్యం



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**లింగాలఘణపురం, జూలై 31 ప్రభాతవార్త :** పూర్తి స్వచ్ఛతా గ్రామాలే స్వచ్ఛ సర్వేక్షన్ ప్రథమ లక్ష్యం అని జిల్లా కలెక్టరన సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2023పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఆయన స్వయంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతీ ఇంటికి తిరుగుతూ ప్రతీ గ్రామంలో ప్రతీ ఇల్లు పూర్తి స్వచ్ఛత సాధించాలని అందుకుగాను గ్రామాల్లో రెండు గుంతల మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు, తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే కార్యక్రమం, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం, మరుగుదొడ్లలో వై జంక్షన్ ఉండేవిధగా చర్యలు తీసుకోవాలని, తదితర పారిశుధ్య కార్యక్రమాలు రోజువారిగా పక్కాగా నిర్వహించాలని ఆయన స్థానిక అధికారులను ఆదేశించారు. జిల్లాలో గుర్తించబడిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు నిర్వహించే గ్రామాలలో ప్రత్యేక అధికారులకు కేటాయించిన విధులను పక్కాగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, మండల ప్రత్యేకాధికారిణి కెఆర్.లత, జిల్లా వెల్ఫేర్ అధికారిణి జయంతి, స్వచ్ఛభారత్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కరుణాకర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు. అనంతరం మండలంలోని నవాబుపేట రిజర్వాయర్‌ను కలెక్టర్ సందర్శించి వర్షాల కారణంగా వచ్చిన వరద నీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ వినయలత తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



**మహబూబాబాద్, జూలై 31, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా గార్లమండలం పుల్లూరు గ్రామానికి చెందిన సర్పంచ్ మాలోతు జ్యోతి తమ గ్రామపంచాయతీలోని విద్యుత్ సమస్యలపై నగదును గ్రామపంచాయతీ ఖాతా ద్వారా చెల్లింపు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అట్టి పనులను చేపట్టలేదని విద్యుత్ అధికారులను వివరణ అడుగగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అట్టి సమస్యను పరిష్కరించి పనులను చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దవంగర మండలం పోచారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ గత 28సంవత్సరాల నుండి తనపేరు మీద ఉన్న భూమిని పక్కరైతు ఆక్రమించుకున్నాడని తన భూమి సరిహద్దులపై టిపాన్ ద్వారా ఇప్పటికీ రెండుసార్లు ధరఖాస్తు చేసుకున్నా ఇంతవరకు సర్వేచేసి హద్దులు నిర్ణయించలేదని చర్యలు తీసుకొని తగు న్యాయం చేయాలని కోరారు. ప్రజావాణిలో మొత్తం 155ధరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి వివిధ శాఖలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ప్రజావాణిలో జెడ్పిసీఈవో రమాదేవి, డిఆర్‌డిఒ సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


# వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

## బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్

**కాటారం, జూలై 31, ప్రభాతవార్త**

మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోకి వరదనీరు వచ్చి గ్రామస్థులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత కుటుంబాలను టిపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు సోమవారం బాధితులను పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి 25కిలోల బియ్యం, దుప్పట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ..వరద బాధితులను పార్టీలకు అతీతంగా దుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపత్తు నిర్వహణ నుండి బాధితులకు 50వేలు, మృతుల కుటుంబాలకు 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఎంపిటీసీ దెబ్బేట అనిల్, నాయకులు మూల శంకర్ గౌడ్, ఎండి రుక్మొద్దీన్, నల్ల రాజిరెడ్డి, గన్నారపు సదయ్య, పీసరి రాజేష్, కార్యకర్తలు ఉన్నారు.



# జీసీసీలో కారుణ్య నియామకాలు



**ఏటూర్‌నాగారం, జూలై 31,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ నందు వివిధ హోదాలలో పని చేస్తూ మృతి చెందిన ఉద్యోగ వారసులు ఐదుగురికి కారుణ్య నియామకాలు జరపినట్లు జీసీసీ డిఎం ప్రతాప్ రెడ్డి తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ క్యాడర్లలో ఒకరు, సేల్స్ మెన్ క్యాడర్‌లో ఒకరు, మేజరర్ కమ్ వాచ్‌మెన్‌గా ఒకరు, వాచ్‌మెన్ క్యాడర్‌లో ఒకరి చొప్పున మొత్తం ఐదురురు ఎంపికైనట్లు తెలిపారు. ఇట్టి నియామకాలకు సోమవారం ఐటిడిఏలో పీవో అంకిత్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. జూనియర్ అసిస్టెంట్‌గా తాడ్వాయి మండలంలోని ఊరట్ట గ్రామానికి చెందిన ఉపేందర్ తండ్రి మోహన్‌రావు,వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన సునీల్ కుమార్ తండ్రి పరమ్ సింగ్, మహదేవ్‌పూర్ మండలంలోని సతీష్, తండ్రి లక్ష్మీనారాయణ, అసంపర్తి మండలంలోని మంగపాడు గ్రామానికి చెందిన రమేష్ తండ్రి లక్ష్మణుడు, ఫారుక్ నగర్ మండలంలోని బూరుగుల గ్రామానికి చెందిన భిక్షపతి తండ్రి వెంకటయ్య సేల్స్ మెన్ క్యాడర్‌లో వరంగల్ జిల్లాలోని నర్సంపేట్ గ్రామానికి చెందిన ఖలీముద్దీన్ తండ్రి రఫీయుద్దీన్, వాచ్ మెన్ క్యాడర్‌లో కుబీర్ మండల్‌లోని సిరిపల్లి గ్రామానికి చెందిన భారతి భాయి భర్త ధర్మలు ఎంపికైనట్లు జీసీసీ డిఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

# వరంగల్ స్టార్ బ్రదర్స్‌కు జాతీయస్థాయి గుర్తింపు

## విజయానిరుద్ధం పద్యనాటకంకు బహుమతులు

## ప్రధానం చేసిన సంస్థ నిర్వాహకులు బి.యన్ రెడ్డి



**వరంగల్ జూలై31 ప్రభాతవార్త:** సాంస్కృతిక కళాపరిషత్ హనుమకొండ వరంగల్ వారి విజయానిరుద్ధం పద్యనాటకంనకు జాతీయస్థాయి బహుమతులు లభించడం ఆనంద దాయకమని ఆ సంస్థ అధ్యక్షుడు దేవ్రరాజు రవీందర్రావు, ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి రమేష్ తెలిపారు. అభినయ ఆర్ట్స్ తిరుపతి హనుమా అవార్డ్స్ 23వ వార్షికోత్సవ సందర్భంగా 2023 జాతీయస్థాయి పద్యనాటక పోటీల్లో వరంగల్ స్టార్ బ్రదర్స్ సాంస్కృతిక కళాపరిషత్ హనుమకొండ వరంగల్ వారి విజయానిరుద్ధం నాటకం ప్రాథమిక పరిశీలనలో గుర్తింపు పొంది ఈనెల 25వ తేదీ మంగళవారం తిరుపతి లోని మహతి ఆడిటోరియం లో ప్రదర్శించబడింది. ప్రదర్శనలు ముగిసిన అనంతరం ఉభయ రాష్ట్రాల నుండి విజేతలను న్యాయ నిర్ణేతలు ప్రకటించారు. అందులో ప్రదర్శించబడిన నాటకాలలో వరంగల్ వారి విజయానిరుద్ధం పద్యనాటకంకు ఉత్తమ హాస్యనటుడు విశారదుడు పాత్రధారి జూలూరి నాగరాజు, ఉత్తమ హాస్యనటి చిత్రలేఖ పాత్రధారిణి కుమారి శాలినికి, ఉత్తమ ఆహార్యం బి.వెంకటస్వామికి మూడు బహుమతులు గెలుచు కోవడం అభినందనీయమని అన్నారు. ఆ నాటక కళాకారులు అడ్లూరి చంద్రశేఖర్, సీత వెంకటేశ్వర్లు, గూడూరు బాలాజీ, వనపర్తి రాజేంద్రప్రసాద్, గోదాసి అశోక్, పెద్దపల్లి మధుసూరన్, పిట్టలు కృష్ణ, తాటికొండ లక్ష్మణమూర్తి, సురభి రమాలక్ష్మి, సంగీతం సురభి కోండలరావు, నాగరాజు, లైటింగ్ సెట్టింగ్స్ సురభి సంతోష్ నాటకాలని ఆదరించిన కళా హృదయులకు, కళా పోషకులకు సంస్థ అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రేమ రక్కసికి ఖోఖో క్రీడాకారుడు మృతి

## ప్రేయసి కోసం జాతీయ స్థాయి క్రీడాకారుడు ఆత్మహత్య

**మామునూర్ జూలై31 ప్రభాతవార్త:**



ప్రేమ విఫలమైనదని మనస్తాపం చెందిన జాతీయ స్థాయి ఖోఖో క్రీడాకారుడు సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెల్లితే ఖిలా వరంగల్ మండలం బోల్లికుంట గ్రామానికి చెందిన జున్ను గణేష్ ఖోఖో జాతీయ స్థాయి క్రిడాకారుడు. కొంత కాలంగా ఒక యువతిని ప్రేమించిన విషయం వారి ఇంట్లో తెలియడంతో మనస్థాపానికి గురైన గణేష్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని గణేష్ బంధువులు ఆరోపిస్తున్నారు. మామునూర్ పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపురు.

# వరద భాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## తక్షణ సహాయంగా 30 వేలు ఆర్థిక సహాయం ఇవ్వాలి

## విపత్కర పరిస్థితులు తలెత్తకుండ పరిష్కార మార్గం చూడాలి

## సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి

**మామునూర్ జూలై31 ప్రభాతవార్త:**

వరంగల్ నగరంలో కురిసిన బారి వర్షాల వలన పూర్తిగా మునిగిపోయిన బిఆర్ నగర్, రాజీవ్ నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీ వాసులకి సిపిఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మాజీ కార్పోరేటర్ దిడ్డి నాగరాజు ప్రారంభించారు. అనంతరం సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి మాట్లాడుతూ ప్రకృతి ప్రళయ ప్రభావం వలన ఉమ్మడి వరంగల్ జిల్లా లోని ప్రజలు అతకుతలమై తల్లడిల్లుతున్నారు. ఇల్లు కూలి పోయి, బియ్యం, బట్టలు, ఫ్రిడ్జు గ్యాస్ పోయ్యిలు, విలువైన సామాగ్రిని కోల్పోయి లక్షల్లో నష్టం వాటిల్లి నిర్వాసితులై ప్రజలు బిక్కుబిక్కు మని ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. వర్ష ప్రభావం వలన నష్ట పోయిన ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 30 వేల రూపాయల చొప్పున తక్షణ సహాయం అందిచాలని, కూలిపోయిన ఇళ్ల స్థలంలో ప్రభుత్వం డబుబల్ బెడ్ రూమ్ కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. విపత్కర పరిస్థితులు ఎదుర్కోనేందుకు శాశ్వత పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, ఎండి యాకుబ్, గిరిబోయిన రాములు, యాదక్క, కలకోట్ల యాకూబ్, ఉమేష్ అబ్ తదితరులు పాల్గొన్నారు.

